teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 88 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 20 జూలై 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**అర్చకులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ**

**రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి అర్చక ఉద్యోగులు**

హైదరాబాద్, జులై 19 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ దేవాదాయ, ధర్మాదాయ శాఖ అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర



మిగతా 2 లో





## షాపింగ్, సినిమా బిల్స్ ఉంటే
# నో పార్కింగ్ ఫీజులు

**పార్కింగ్ ఫీజుల నియంత్రణపై బల్దియా అధికారుల ఫోకస్**

**జీవో 63 అమలుపై అధికారులకు కమిషనర్ ఆమ్రపాలి ఆదేశాలు**

**అన్ని సర్కిల్స్ లో తనిఖీల కోసం టీమ్స్ ను ఏర్పాటు**

హైదరాబాద్, జులై 19 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లో పార్కింగ్ ఫీజు వసూళ్ల నియంత్రణపై బల్దియా అధికారులు ఫోకస్ పెట్టారు. జీవో 63ని కఠినంగా అమలు చేయాలని అధికారులకు కమిషనర్ ఆమ్రపాలి ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని సర్కిల్స్ లో తనిఖీల కోసం టీమ్స్ ను ఏర్పాటు చేశారు. అర్ధగంట వెహికిల్ పార్క్ చేస్తే ఫీజు వసూలు చేయొద్దని షాపింగ్, సినిమా బిల్స్ ఉంటే పార్కింగ్ ఫీజులు తీసుకోవద్దని సూచించారు. పార్కింగ్ ఫీజు

మిగతా 2 లో




## తెలంగాణలో సరికొత్త విద్యా విధానంకు
# శ్రీకారం



**3వ తరగతి వరకు అంగన్వాడీల్లో ప్లేస్కూల్ తరహా బోధన**

**4వ తరగతి నుంచి సెమీ రెసిడెన్షియల్స్**

**విద్యార్థులకు రవాణా సదుపాయం**

**విద్యావేత్తలతో ప్రణాళికలకు ముఖ్యమంత్రి ఆదేశాలు**



హైదరాబాద్, జులై 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ విద్యా వ్యవస్థను సరికొత్త విధానంతో ముందుకు తీసుకువెళ్లాలని సీఎం రేవంత్ అధికారులకు ఆదేశించారు. 3వ తరగతి వరకు అంగన్ వాడీల్లోనే ప్లేస్కూల్ తరహా బోధన, 4 నుంచి సెమీ రెసిడెన్షియల్స్, విద్యార్థులకు

మిగతా 2 లో



## రాష్ట్రంలో గ్రూప్ 2 పరీక్ష వాయిదా

**ఆగస్ట్ 7,8 తేదీల్లో జరగనున్న గ్రూప్ 2 ఎగ్జామ్**

**ఈ మేరకు ప్రకటన విడుదల చేసిన టీజీపీఎస్సి**

హైదరాబాద్, జులై 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్ 2 పరీక్ష ప్రభుత్వం వాయిదా వేసింది. ఆగస్ట్ 7,8 తేదీల్లో జరగనున్న గ్రూప్ 2 ఎగ్జామ్ డిసెంబర్ లో నిర్వహించనున్నట్లు టీజీపీఎస్సి శక్రవారం

మిగతా 2 లో



## అమ్మవారి బోనాల జాతరకు 175 ప్రత్యేక బస్సులు

**జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం టీజీఎస్ఆర్టీసీ నిర్ణయం**

హైదరాబాద్, జులై 19 (తీన్మార్ న్యూస్): సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం 175 ప్రత్యేక బస్సులను టీజీఎస్ఆర్టీసీ నడుపుతోందని ఎండీ సజ్జనార్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేశారు. హైదరాబాద్ లోని 24 ప్రాంతాల నుంచి సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలకు ప్రత్యేక బస్సులు తిప్పనుందని స్పష్టం చేశారు. కాచిగూడ రైల్వే స్టేషన్, జేబీఎస్, పటాన్ చెరు, ఈసీఐఎల్, మెహిదీపట్నం, దిల్‌షుక్‌నగర్, కూకట్‌పల్లి, చార్మినార్, ఉప్పల్, మల్కాజిగిరి, పాత

మిగతా 2 లో

## కేంద్రమంత్రి బండి వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ఘాటు వాఖ్యలు

**నిరూపించకపోతే మంత్రి పదవీకి రాజీనామా చేస్తావంటూ సవాల్**



హైదరాబాద్, జులై 19 (తీన్మార్ న్యూస్): కేవలం 30 శాతం మందికే ప్రభుత్వం రుణమాఫీ చేసిందని మిగిలిన 70శాతం మందికి మాఫీ చేయకుండానే కాంగ్రెస్ సంబరాలు చేసుకుంటుదన్న కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. 70 శాతం మంది రైతులకు రుణమాఫీ వర్తించడం లేదంటున్న బండి సంజయ్ అది నిరూపించకపోతే నీ కేంద్ర మంత్రి పదవీకి రాజీనామా చేస్తావా అని ప్రశ్నించారు. తక్షణమే బండి సంజయ్ రైతులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు



మిగతా 2 లో

## నిరుద్యోగుల కోసం అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్ల ఏర్పాటు

**త్వరలోనే ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో నాలెడ్జ్ కేంద్రాలు**

**నిరుద్యోగులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటన**



హైదరాబాద్, జులై 19 (తీన్మార్ న్యూస్): నిరుద్యోగులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరో తీపి కబురు చెప్పారు. ప్రభుత్వం నిర్వహించే వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగుల కోసం అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ప్రారంభిస్తామని తెలిపారు. త్వరలోనే ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో అంబేద్కర్ నాలెడ్జ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 వరకు ఆన్ లైన్‌లో ఉచిత శిక్షణ ఇస్తామని తెలిపారు. కోచింగ్ ఇచ్చేందుకు విషయ నిపుణులను తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కేంద్రంగా ఆన్ లైన్‌లో పాఠాలు బోధిస్తారని

మిగతా 2 లో



## రాగా 24గంటల్లో తీరం దాటనున్న వాయుగుండం

**రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు**

.. వివరాలు 2లో

## చిరు ఉద్యోగుల కష్టాలు కనిపించడం లేదా..?

**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హరీష్‌రావు**

తెలంగాణ బ్యూరో, జులై 19 (తీన్మార్ న్యూస్): చిరు ఉద్యోగుల వెతలు కనిపించడం లేదా అంటూ రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సిద్దిపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ప్రశ్నించారు. వసతిగృహాల్లో ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న తమకు జనవరి నుంచి జూలై వరకు వేతనాలు రావడం లేదని హరీశ్‌రావుకు ఉద్యోగులు మొరపెట్టుకున్నారు. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా



మిగతా 2 లో



## విడుదలైన పీజీఈసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్

**నేడు ఫస్ట్ ఫేజ్ కౌన్సెలింగ్ నోటిఫికేషన్**

**ఈనెల 30న ప్రారంభంకానున్న రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ వెరిఫికేషన్**

.. వివరాలు 2లో

## ముగిసిన మొదటి విడత ఇంజనీరింగ్ సీట్ల కేటాయింపు



.. వివరాలు 2లో

# తెలంగాణలో సరికొత్త విద్యా విధానంకు శ్రీకారం

**మొదటి పేజీ తరువాయి**

రవాణా సదుపాయంపై విద్యావేత్తలతో చర్చించి ప్రణాళికలు రూపొందిచాలని విద్యాశాఖకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు వచ్చే మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని విద్యాశాఖ ముఖ్య కారదర్శి బుర్రా వెంకటేశం ఇతర అధికారులకు సీఎం సూచించారు. ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ కు సమాంతరంగా అన్ని చోట్లా సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్ కొనసాగించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో కలిసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ పై విద్యా శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో సీఎం సూచనలు చేశారు. అలాగే చిన్న పిల్లలకు సొంత గ్రామాల్లోనే సౌకర్యవంతంగా ఉండేలా ప్లే స్కూల్ తరహాలో 3వ తరగతి వరకు అంగన్ వాడీ కేంద్రాలలోనే విద్యాబోధన చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అంగన్ వాడీలలో ఇప్పుడున్న సిబ్బందికి అదనంగా విద్యా బోధన కోసం ప్రత్యేకంగా ఒక టీచర్ నియమించేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. రెసిడెన్షియల్స్ కు రవాణా సౌకర్యం..

ఇక 3వ తరగతి వరకు అంగన్ వాడీ ప్లే స్కూల్ లో బోధన తర్వాత విద్యార్థులు 4వతరగతి నుంచి సెమీ రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుకునేలా






ప్రణాళికలు ఉండాలని అధికారులకు చెప్పారు. అలాగే ఆయా గ్రామాల నుంచి విద్యార్థులు సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్ కు వెళ్లివచ్చేందుకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పించేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా ప్లే స్కూల్, సెమీ రెసిడెన్షియల్ విధానాలకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయడానికంటే ముందే విద్యా వేత్తల అభిప్రాయాలు తీసుకోవాలని విద్యా శాఖను ఆదేశించారు. విద్యావేత్తల సూచనలను బట్టి ముందుగా ఒకట్రెండు మండలాల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టేలా ప్రణాళికలు ఉండాలని చెప్పారు. పాఠశాల్లో వసతులు, సౌకర్యాల పెంపు కోసం ప్రభుత్వ నిధులతోపాటు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్) ఫండ్స్ పైనా దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. వీటితోపాటు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## చిరు ఉద్యోగుల కష్టాలు కనిపించడం లేదా..?

**మొదటి పేజీ తరువాయి**

స్పందించారు. ప్రభుత్వ ఎస్సీ, బీసీ వసతి గృహాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఏడు నెలలుగా జీతాలు పొందక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇంటి అద్దెలు చెల్లించడం కూడా భారంగా మారిందని, పీఎఫ్ డబ్బులు సైతం జమచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తున్నట్లు తప్పుడు ప్రచారం చేసుకుంటున్న కాంగ్రెస్ సర్కారుకు ఈ చిరు ఉద్యోగుల వెతలు కనిపించడం లేదా? అంటూ నిలదీశారు. తక్షణమే ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలకు పరిష్కారం చూపాలని, ఏడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## ముగిసిన మొదటి విడత ఇంజనీరింగ్ సీట్ల కేటాయింపు

తెలంగాణ బ్యూరో, జులై 19 (తీన్మార్ న్యూస్): మొదటి విడత ఇంజనీరింగ్ సీట్ల కేటాయింపు ముగిసింది. ఈ మేరకు అలాట్‌మెంట్ ఆర్డర్‌ను ఉన్నత విద్యాశాఖ అధికారులు శుక్రవారం రాత్రి విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వెబ్ ఆప్షన్లు ఇచ్చిన 95,383 మంది విద్యార్థులకు సంబంధించి మొదటి విడతలో 70,665 ఇంజినీరింగ్ సీట్లను కేటాయించారు. ఈ కేటాయింపులతో 12,001 సీట్లు 14.52 శాతం మేర భర్తీ కాకుండా మిగిలాయి. సీటు పొందిన విద్యార్థులు ఈనెల 22లోగా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని ఎంసెట్ కన్వీనర్ సూచించారు. కోర్సుల వారీగా తొలి విడతలో సీఎస్ఈలో 94.20 శాతం, ఈఈఈలో 58.38, సివిల్‌లో 44.76, మెకానికల్‌లో 38.50 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. 3 యూనివర్సిటీలు, 28 ప్రైవేటు కాలేజీల్లో ఇంజినీరింగ్ సీట్లు హౌజ్‌ఫుల్ అయినట్లుగా అధికారులు వెల్లడించారు. అలాట్‌మెంట్ ఆర్డర్ కోసం విద్యార్థులు http://tseapcet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని అధికారులు తెలిపారు.

## విడుదలైన పీజీఈసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్



హైదరాబాద్, జులై 19 (తీన్మార్ న్యూస్): ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మ్, ఫార్మ్ డీలో ప్రవేశాలకు నిర్వహించిన పీజీఈసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను కన్వీనర్ రమేశ్ బాబు శుక్రవారం ప్రకటించారు. ఫస్ట్ ఫేజ్ కౌన్సెలింగ్ నోటిఫికేషన్ శనివారం రానుండగా ఆన్ లైన్ రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ ఈనెల 30 నుంచి ప్రారంభం కానుంది. ఆగస్టు 9 వరకు ఇది కొనసాగనుంది. స్పెషల్ కేటగిరీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆగస్టు 1 నుంచి 3వ తేదీ వరకు కొనసాగనుంది. వచ్చే నెల 12, 13 తేదీల్లో ఫస్ట్ ఫేజ్ వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఆగస్టు 17న ప్రొవిజినల్ లిస్ట్‌ను వెబ్ సైట్‌లో అప్ లోడ్ చేయనున్నారు. కాగా సీట్లు పొందిన విద్యార్థులు వచ్చేనెల 18 నుంచి 21 వరకు సంబంధిత కాలేజీల్లో ట్యూషన్ ఫీజు చెల్లించిన రశీదు, ఒరిజినల్ సర్టిఫికెట్లతో వెరిఫికేషన్ కు హాజరై సీటు కన్ఫామ్ చేసుకోవాల్సి ఉంటుంది. సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్ ప్రక్రియ ఆగస్టు 20 నుంచి ప్రారంభం కానుందని పీజీఈసెట్ కన్వీనర్ రమేశ్ బాబు తెలిపారు. వచ్చేనెల 20 నుంచి 23వ తేదీ వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగుతుందని వెల్లడించారు. 25, 26 తేదీల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. 27న తప్పొప్పుల సవరణకు చాన్స్ ఇచ్చారు. ప్రొవిజినల్ లిస్టును 30వ తేదీన వెబ్ సైట్‌లో అప్ లోడ్ చేయనున్నారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 3 వరకు సీట్లు పొందిన విద్యార్థులు సంబంధిత కాలేజీల్లో ట్యూషన్ ఫీజు చెల్లించిన రశీదు, ఒరిజినల్ సర్టిఫికెట్లతో వెరిఫికేషన్ కు హాజరై సీటు కన్ఫామ్ చేసుకోవాల్సి ఉంటుంది. కాగా ఆగస్టు 31వ తేదీ నుంచి క్లాసులు ప్రారంభమవుతాయని కన్వీనర్ స్పష్టంచేశారు. కాగా ఇతర వివరాలకు http://pgecetadm.tsche.ac.in వెబ్ సైట్‌ను సందర్శించాలని ఆయన సూచించారు.

## అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**మొదటి పేజీ తరువాయి**

అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డి.వి.అర్ శర్మ, జనరల్ సెక్రెటరీ ఆనంద్ శర్మలు సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి అర్చక ఉద్యోగుల సమస్యలు విన్నవించారు. ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్నారు కాబట్టి అర్చకుల బదిలీలు చేయకూడదని ముఖ్యమంత్రి సెక్రెటరీ సీనియర్ ఐఏఎస్ శేషాద్రికి ఆదేశాలు ఇచ్చారు. దేవాదాయ శాఖలో 5 సంవత్సరాలకు పైగా పని చేస్తున్న అర్చక ఉద్యోగులను రెగ్యులర్ చేయడం, ఒకే శాఖ ఒకే వేతన విధానంలో భాగంగా అర్చక ఉద్యోగులకు ఈఏఎఫ్ ద్వారా వేతనాలు అందించడం, అర్చకులకు, సిబ్బందికి పదవీ విరమణ సమయంలో ప్రస్తుతం రూ. 2 లక్షలు మాత్రమే దేవాదాయ శాఖ చెల్లిస్తుంది. కనీస పెన్షన్ అమలు చేయాలని, దేవాదాయ శాఖ సంబంధించిన భూముల రక్షణకు రాష్ట్ర స్థాయిలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని కోరారు.

దేవాలయ సిబ్బందికి ఈవోల ప్రమోషన్స్ త్వరితగతిన చేపట్టాలని కోరారు. అర్చక ఉద్యోగులకు కూడా ఇతర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి హెల్త్ కార్డులు అందచేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన సందర్భంగా డీవీఆర్ శర్మ, ఆనంద్ శర్మలు సీఎం రేవంత్ రెడ్డికి దైవ ప్రసాదాన్ని, శేషవస్త్రాలు అందచేసి ఆశీర్వదించి, ధన్యవాదాలు తెలిపారు.

## నిరుద్యోగుల కోసం అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్ల ఏర్పాటు

**మొదటి పేజీ తరువాయి**

స్పష్టం చేశారు. అభ్యర్థులకు వచ్చే సందేహాలను ఆయా కేంద్రాల్లోనే డౌట్స్ క్లియర్ చేస్తారని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ హామీ ఇచ్చిన జాబ్ క్యాలెండర్‌ను త్వరలోనే ప్రకటిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. కాగా, వచ్చే నెలలో జరగనున్న గ్రూప్–2 ఎగ్జామ్‌ను వాయిదా వేయడంతో పాటు గ్రూప్–2, 3 పోస్టుల సంఖ్యను పెంచాలని గత కొంతకాలంగా ఆందోళన చేస్తోన్న నిరుద్యోగులు.. ఈ అంశంపై చర్చించేందుకు ఇవాళ రాష్ట్ర సచివాలయంలో భట్టి విక్రమార్కతో భేటీ అయ్యారు. నిరుద్యోగులతో ఆయన చర్చలు జరిపారు. అనంతరం మీడియతో



మాట్లాడుతూ గ్రూప్–2 పరీక్ష వాయిదా అంశాన్ని పరిశీలిస్తామని అభ్యర్థులకు హామీ ఇచ్చారు. డిసెంబర్ చివరి వారంలో నిర్వహణకు సాధ్యాసాధ్యులపై అధికారులతో చర్చిస్తామన్నారు. నిరుద్యోగుల కోరిక మేరకు డిసెంబర్ చివరి వారానికి గ్రూప్–2 పరీక్ష వాయిదా అంశాన్ని పరిశీలించాలంటూ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డికి అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. కాంగ్రెస్ పవర్‌లోకి వచ్చిన మూడు నెలల కాలంలోనే 54 వేల ఉద్యోగాలకు మోక్షం కల్పించామని గుర్తు చేశారు. ఉద్యోగ ఖాళీలు వెతికి జాబ్ క్యాలెండర్ను ప్రకటిస్తామని, ఓవర్ లాపింగ్ లేకుండా పోటీ పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసమని పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వం మొదటి పది సంవత్సరాల్లో ఉద్యోగాలు భర్తీ చేసి ఉంటే లక్షలాది కుటుంబాలు స్థిరపడేవని ఈ రోజు పరిస్థితి ఇలా ఉండేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు.

## కేంద్రమంత్రి బండి వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ఘాటు వాఖ్యలు

**మొదటి పేజీ తరువాయి**

రుణమాఫీ చేస్తుంటే భరించలేకపోతున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు నల్ల చట్టాలను తెచ్చి అణిచివేసే ప్రయత్నం చేసింది మీరు కాదా అని నిలదీశారు. రైతులకు ఇంత భారీ స్థాయిలో రుణమాఫీ జరుగుతుంటే ప్రశంసించాల్సింది పోయి విమర్శలా అని నిప్పులు చెరిగారు. దేశంలోనే ఒక రైతుకు రూ.2లక్షల రుణమాఫీ చేసింది తెలంగాణ ప్రభుత్వమం మాత్రమేనని, మీ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఈ స్థాయిలో రుణమాఫీ అమలు చేశారా అని ప్రశ్నించారు. భారీ వర్షాలకు పంట నష్టపోయిన గుజరాత్ రైతులకు వందల కోట్లు కేటాయించిన మీ ప్రభుత్వం తెలంగాణ రైతుల పంటలు నామా రూపాలు లేకుండా కొట్టుకుపోతే కనీసం ఒక్క రూపాయి అయినా విడుదల చేశారా అని ప్రశ్నల వర్షం కురింపించారు. ఆగస్టు లోపు రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. రుణమాఫీపై కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడిన తీరు విడ్డూరంగా ఉందని విమర్శలు గుప్పించారు. రైతులకు ఇంత పెద్ద ఎత్తున సంక్షేమం జరుగుతుంటుంటే సమర్థించాల్సింది పోయి విమర్శిస్తున్నారంటే మీ కుహనా బుద్ధి అర్థం అవుతుందని మండిపడ్డారు. మీరు కేంద్రం నుండి రాష్ట్రానికి ఏం తెస్తారో చెప్పండి.. రైతులకు ఏం తెస్తారో తెలంగాణ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ వ్యవహార శైలి చూస్తుంటే గురివింద గింజ నలుపెరుగదు అనే సామెతను గుర్తు చేస్తుంది. రైతులకు జరుగుతున్న కార్యక్రమాన్ని ప్రశంసించే ప్రయత్నం చేయండి. అంతే తప్ప రైతులకు సంబంధించిన ఈ మంచి కార్యక్రమాన్ని విమర్శించే ప్రయత్నం చేయవద్దని హితవు పలికారు.

## మేడిగడ్డ బరాజ్‌లో పెరిగుతున్న వరద ఉధృతి

**లోతట్టు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తున్న అధికారులు**



మహదేవపూర్, జూలై 19 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహదేవపూర్ మండల పరిధిలోని అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ బరాజ్‌లో వరద ఉధృతి పెరిగుతోంది. కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎగువన ఉన్న మహారాష్ట్రలోని ప్రాణహిత, గోదావరి నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో శుక్రవారం 16.17 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం కలిగిన మేడిగడ్డ బరాజ్‌కు 1,93,550 క్యూసెక్యుల ప్రవాహం వస్తోంది. బరాజ్‌లోని మొత్తం 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. వరద తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని భారీ నీటి పారుదల శాఖ అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## విధులలో ఉన్న విద్యుత్ సిబ్బందిపై దాడి చేస్తే చర్యలు

**హెచ్చరించిన సంస్థ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ ఐఏఎస్**



హైదరాబాద్, జులై 19 (తీన్మార్ న్యూస్): విధి నిర్వహణలో ఉన్న విద్యుత్ అధికారులపై, సిబ్బంది పై దాడి చేయడం, విధులు నిర్వర్తించకుండా అడ్డగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ ఐఏఎస్ హెచ్చరించారు. నిన్న (గురువారం) బంజారా హిల్స్ సర్కిల్ పరిధిలోని మోతీ నగర్ లో జరిగిన సంఘటనలో గాయపడిన సిబ్బంది గణేష్, శ్రీకాంత్ మరియు భాస్కర్‌లను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్య పరంగా అవసరమైన సహాయాన్ని అందించాలని సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజినీర్ చంద్ర శేఖర్‌ను, డివిజనల్ ఇంజినీర్ గ్రీన్ ల్యాండ్స్ సుధీర్‌లను ఆదేశించారు. గురువారం బంజారాహిల్స్ సర్కిల్‌లో లైన్ ఇన్స్పెక్టర్ రోజు లాగానే ఇంటింటికి తిరుగుతూ విద్యుత్ బకాయిలపై సమాచారం ఇస్తూ ఈతేదీ లోపు చెల్లించాలని కోరుతూ వెళుతున్నాడు. అయితే ఓ ఇంటి వద్దకు వెళ్లి విద్యుత్ బకాయిలు చెల్లించాలని కోరాడు. దీనిపై లైన్ ఇన్స్పెక్టర్‌ను ఇద్దరు యువకులు ఎందుకు చెల్లించాలని కోరారు. విద్యుత్ బకాయిలు ఉందని మీరు కట్టకపోతే లైన్ కట్ చేయాల్సి ఉంటుందని తెలిపాడు. దీంతో రెచ్చిపోయిన యువకులు లైన్ ఇన్స్పెక్టర్ పై విచక్షణా రహితంగా దాడికి దిగారు. లైన్ ఇన్స్పెక్టర్‌ను దుర్భాష లాడుతూ పొట్టుపొట్టు కొట్టాడు. లైన్ ఇన్స్పెక్టర్ పొట్టలో పిడుగుద్దులు కొట్టడంతో దీంతో లైన్ ఇన్స్పెక్టర్ అక్కడే కూలబడిపోయాడు.

## షాపింగ్, సినిమా బిల్స్ ఉంటే నో పార్కింగ్ ఫీజులు

**మొదటి పేజీ తరువాయి**

ఎంత వసూలు చేస్తున్నారు ప్రతి మల్టీప్లెక్స్, థియేటర్లలో డిస్ ప్లే ఏర్పాటు చేయాలన్నారు ఆమ్రపాలి. జీహెచ్ఎంసీ సమస్యలపై ఫోకస్ పెట్టిన జోనల్, అడిషనల్ కమిషనర్లతో ఆమ్రపాలి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శానిటేషన్ వర్కర్ల హాజరు ఇంప్రూవ్ కావాలన్నారు. రోడ్డలపై గుంతలు పూడ్చాలని చెప్పారు. చెరువులు, నాలాల దగ్గర చెత్త లేకుండా చూడాలని ఆదేశించారు. డెంగ్యూ కేసుల ట్రేస్ ఔట్ లో స్పీడప్ చేయాలన్నారు.

## రాష్ట్రంలో గ్రూప్ 2 పరీక్ష వాయిదా

**మొదటి పేజీ తరువాయి**

ప్రకటించింది. డీఎస్సీ పరీక్షలు కూడా అదే సమయంలో ఉన్నాయని గత కొన్ని రోజులుగా అభ్యర్థులు ఆందోళన చేస్తుండగా ప్రభుత్వ ఈ నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వం వేసిన గ్రూప్ – 2 నోటిఫికేషన్ లో 783 పోస్టుల ఉన్నాయి. పలు కారణాలు వల్ల ఇప్పటికే మూడు సార్లు వాయిదా పడ్డ గ్రూప్ 2 ఎగ్జామ్ మరో సారి వాయిదా పడింది. ఈ పోస్టులకు 5.51 లక్షల అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. గురువారం ప్రభుత్వం అభ్యర్థులతో చర్చలు జరిపింది. పోస్టులు పెంచి, ఎగ్జామ్ వాయిదా వేయాలని అభ్యర్థులు డిమాండ్ చేశారు.

## అమ్మవారి బోనాల జాతరకు 175 ప్రత్యేక బస్సులు

**మొదటి పేజీ తరువాయి**

బోయిన్‌పల్లి, హకీంపేట్, మల్కాజిగిరి, నాంపల్లి తదితర ప్రాంతాల నుంచి సికింద్రాబాద్ వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. బోనాలకు వెళ్లే భక్తులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా, సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలు ఈ నెల 21 నుంచి 22 వరకు జాతర జరగనుంది.

## రాగా 24గంటల్లో తీరం దాటనున్న వాయుగుండం

హైదరాబాద్, జులై 19 (తీన్మార్ న్యూస్): పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉన్న వాయుగుండం రాగా 24 గంటల్లో ఓడిశా వెంబడి తీరం దాటే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ ప్రభావంతం రాష్ట్ర వాప్తంగా పలు జిల్లాల్లో తెలికపాటి నుంచి అత్యంత భారీ వర్షాలు కురసే అవకాశం ఉన్నట్లుగా ఐఎండీ అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని దీంతో అప్రమత్తమైన అధికారులు అక్కడ ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఇక ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కరిసే అవకాశం ఉన్నట్లుగా అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఆగని పాకిస్తాన్ దాడులు...

జమ్మూ కాశ్మీర్‌లో గత 38 రోజుల్లో 9 దాడులు జరిగాయి. ఇందులో 12 మంది సైనికులు, 10 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి పరిస్థితుల మధ్య కశ్మీర్‌లో పెరుగుతున్న ఉగ్రవాదానికి చెక్ ఎప్పుడు పడుతుందా అని అంతా వేచి చూస్తున్నారు. జమ్మూ కశ్మీర్‌లో పెరుగుతున్న ఉగ్రవాదులు ఉనికిపై భారత్ ఆర్మీ, కశ్మీర్ పోలీసులతో కలిసి సంయుక్త ఆపరేషన్లు కొనసాగిస్తున్నాయి. జమ్మూ, దోడా, కథువా, జమ్మూ కాశ్మీర్‌లోని రియాసి జిల్లాల్లో అనుమానాస్పద కదలికలు ఉన్నట్లు సమాచారం అందడంతో మరిన్ని భద్రతా బలగాలను మోహరించారు. జమ్మూలో, అఖ్నూర్ సెక్టార్‌లోని దిగువ ఘరోటా, థాథి, పరిసర ప్రాంతాల్లో పోలీసులు, అఖీఖఈ సిబ్బంది సంయుక్తంగా ఆపరేషన్ చేస్తున్నారు. అలాగే, కథువాలో, లోహై మల్హర్‌లోని బద్నోటా గ్రామంతో సహా మాచెడి-కిండ్లీ-మల్హార్ పర్వత ప్రాంతాల్లో కూడా సోదాలు నిర్వహిస్తున్నారు. అయితే, భద్రతా బలగాలు ఎంతగా కష్టపడుతున్నా.. ఉగ్రవాదులు తమ ప్లాన్లు మారుస్తూ.. కొత్త మార్గాల్లో కశ్మీర్‌లోకి చొరబడటం మరింత కలవరాన్ని సృష్టిస్తోందిజమ్మూ కాశ్మీర్‌లోని పీర్ పంజాల్‌కు దక్షిణ ప్రాంతం ఉగ్రవాదానికి కొత్త చిరునామాగా మారిందని భద్రతా అధికారులు చెబుతున్నారు. గత రెండేళ్లలో పీర్ పంజాల్‌కు ఉత్తరం నుంచి దక్షిణాన ఉన్న పీర్ పంజాల్‌కు టెర్రర్ కార్యకలాపాలు మారడంపై ఆర్మీ ఆందోళన చెందుతోంది. ఇటీవలి ఉగ్రదాడుల గురించి విశ్లేషించడానికి ఇటీవల యూనిఫైడ్ కమాండ్ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అలాగే, ఆగస్టు 19తో ముగిసే అమర్‌నాథ్ యాత్రలో యాత్రికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. నిజానికి, ఈ ప్రాంతంలో శాంతి నెలకొందనే అభిప్రాయంతో ఇక్కడ భద్రతా బలగాలను తగ్గించారు. దీనితో ఇక్కడ ఉగ్రవాదుల కదలికలు ఎక్కువైనట్లు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో జమ్మూ ప్రాంతంలో భద్రతా, గూఢచార సంస్థలతో సంయుక్త ఆడిట్ కూడా నిర్వహించారు. ఎక్కడెక్కడ బలగాలు తక్కువగా ఉన్నాయో గుర్తించారు. ఆయా గ్యాపుల్లో బలగాలను మొహరించారు. అయితే, జమ్మూ ప్రాంతంలో మతపరమైన విధ్వంసాలను ఉపయోగించుకునేందుకు పాకిస్థాన్ ప్రయత్నిస్తోందని.. అందుకే ఉగ్రవాదులు దాడులకు పాల్పడుతున్నారని ఇంటెలిజెన్స్ వర్గాలు కూడా తెలిపాయి.ఇక, కశ్మీర్‌లో శాంతి నెలకొనడం పాకిస్థాన్‌కు ఇష్టం లేదనీ.. అందుకే, జమ్మూ కశ్మీర్‌లోకి ఉగ్రవాదులను నెడుతున్నారని భారత్ ఆర్మీ చెబుతోంది. ముఖ్యంగా జమ్మూ ప్రాంతంలో మతపరమైన విధ్వంసాలను ప్రేరేపించేందుకు పాకిస్థాన్ ప్రయత్నిస్తోందని, అందుకే ఉగ్రవాదులు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని అంటున్నారు. ఈ ప్రాంతంలో పూర్తిగా సాధారణ పరిస్థితులు నెలకొన్నాయనే వాస్తవాన్ని పాకిస్తాన్ కూల్చివేయాలని కోరుకుంటోందని కశ్మీర్‌లో స్థానిక ఉగ్రవాద రిక్రూట్‌మెంట్‌లు తగ్గడం వల్ల, పాకిస్తాన్ సరిహద్దుల నుండి ఉగ్రవాదులను పంపుతోందని, జమ్మూ కాశ్మీర్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆర్‌ఆర్ స్వైన్ చెబుతున్నారు. అయితే, అనుకున్నంత ఎక్కువగా ఈ ప్రాంతంలో టెర్రరిస్టులు లేరనీ తక్కువ సంఖ్యలోనే ఉన్నారని అన్నారు.ఇక, పోలీస్ డీజే చెప్పిన మాటలను జమ్మూ కశ్మీర్‌లోని రాజకీయ పార్టీలు కొట్టిపారేస్తున్నాయి. ఇటీవల జరుగుతున్న దాడుల్ని ఖండించిన పీడీపీ పార్టీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ.. కశ్మీర్‌ని యూటీగా మార్చి, కేంద్ర పాలనలోకి వెళ్లిన తర్వాత ఉగ్రదాడులు పెరిగాయని వెల్లడించారు. దాదాపు 50 మంది సైనికులు ప్రాణాలు కోల్పోతే.. ఎవ్వరికీ జవాబుదారీతనం లేదని విమర్శించారు. ఈ మేరకు డీజీ స్వేన్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. డీజీగా ఉండి కశ్మీర్‌లో రాజకీయాలను చక్కదిద్దడంలో బిజీగా ఉన్నారనీప్రజలను, జర్నలిస్టులను, రాజకీయ నాయకులను ఎలా వేధించాలా అని ఆయన ఆలోచిస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీవ్రవాదంతో యుద్ధం చేయకుండా.. సొంతవారైన కశ్మీర్ ప్రజలతో యుద్ధం చేస్తుందని విమర్శించారు. ఎంతో మంది జవాన్లు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతున్నారనీ వారి బాధ్యత పోలీసులదా, రాజకీయ నేతలదా అని ప్రశ్నించారు. సరిహద్దులో ఉన్న భద్రతా బలగాలు తీవ్రవాదులు రాకుండా చూడాలనీ.. దానికి, కశ్మీరీ ప్రజలు, రాజకీయ నాయకులు బాధ్యులు కారని వెల్లడించారు. దీనికి పూర్తి బాధ్యత కేంద్రం వహించాలని డిమాండ్ చేశారు. అయితే, కశ్మీర్‌లో పరిస్థితులు ఎప్పుడూ సంక్లిష్టంగానే ఉంటాయన్నది నిజం. అందుకే, భద్రతా బలగాలు ఎంత ప్రయత్నించినప్పటికీ కశ్మీర్ నుండి ఉగ్రవాదాన్ని పూర్తిగా రూపుమాపలేకపోతున్నారు. దీనికి తోడు, స్థానికి గైడ్‌ల సహకారంతోనే విదేశీ ఉగ్రవాదులు కశ్మీర్‌లో పాగా వేస్తున్నారని ఇటీవల కూంబింగ్ ఆపరేషన్లలో భద్రతా బలగాలు కూడా గుర్తించాయి.ఇలాంటి పరిస్థితుల మధ్య కొన్ని ప్రాంతాలకు వెళ్లడానికి కూడా సైనికులు, పోలీసులు వెనకాడే పరిస్థితి ఉంది. కొన్ని మారుమూలు గ్రామాలకు వెళ్లాలంటే ఆర్మీ ఆపరేషన్లు నిర్వహించే సమయంలోనే సాధ్యం అవుతుంది. లేకపోతే, ఆయా గ్రామాలకు వెళ్లే పోలీసులు ప్రాణాలతో బయటపడలేని పరిస్థితులు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎక్కడైన అనుమానితులు ఉన్నా వారిపైన నిఘా ఉంచే పరిస్థితులు లేవు. ముఖ్యంగా, ఉత్తర కశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాలు మిలిటెంట్లకు రక్షణ దుర్గాలుగా ఉన్నాయనే అనుమానాలు గతంలో బలంగా ఉండేవి. అయితే, అక్కడ భారీగా బలగాలను మోహరించడంతో ఇప్పుడు ఉగ్రవాదులు దక్షిణం వైపు దృష్టి పెట్టినట్లు తెలుస్తుంది. ఇక, దీన్ని ఎదుర్కోడానికి భద్రతా బలగాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయినిజానికి, కాశ్మీర్ దశాబ్దాలుగా మిలిటెన్సీ సమస్యని ఎదుర్కొంటూనే ఉంది. పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాదుల చొరబాట్లతో పాటు, సరిహద్దు ఉగ్రవాదం భద్రతా సవాళ్లకు కారణం అవుతోంది. అయితే, కాశ్మీర్‌లో మోహరించిన సైన్యం.. స్థానిక ప్రజలను తీవ్రవాద దాడుల నుండి రక్షించడానికి ఉద్దేశించిందే అయినప్పటికీ.. కొన్ని సందర్భాల్లో భారత్ ఆర్మీ నుండి అమాయక ప్రజలు దాడుల్ని ఎదుర్కొంటున్నాయనే ఆరోపణలు కూడా లేకపోలేదు. గతంలో అమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఇండియా నివేదికలు దీనికి సంబంధించిన వివరాలను కూడా ప్రచురించింది. దశాబ్దాలుగా ఇక్కడ మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతుందనే ఆరోపణలు ఉన్నాయి.ఓ నివేదిక ప్రకారం, సాయుధ దళాల దాడుల కారణంగా.. 2022లో 19 మంది పౌరులు చనిపోతే అందులో 9 మంది హిందూ మైనారిటీలు ఉన్నట్లుగా గుర్తించారు. అలాగే, 2019 ఆగస్ట్ నుండి 2021 నవంబర్ మధ్య 87 మంది పౌరులు చనిపోయినట్లు నివేదిక వెల్లడించింది. ఇక, కౌంటర్ టెర్రరిజం పేరుతో జమ్మూ కశ్మీర్‌లో పౌరులను టార్గెట్ చేస్తున్నట్లు నివేదికలు కొన్ని చెబుతున్నాయి. ఈ పరిస్థితుల మధ్య కశ్మీర్‌లో భద్రతా బలగాలపై స్థానికులు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# పెరిగిన గోదావరి వరద ప్రభావం

## ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ కంట్రోల్ రూమ్ 6309842395. 08717-293246 ఏర్పాటు



ఏటూనాగారం, జులై 19 (తీన్మార్ న్యూస్): గోదావరి ప్రభావం పెరిగింది ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. శుక్రవారం ఏటూరునాగారం మండలంలోని రామన్నగూడెం కరకట్ట మరమ్మతు పనులను, దొడ్ల, కొండాయి బ్రిడ్జి గోదావరి వరద ఉధృతి ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 65 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని, వచ్చే మూడు రోజులు భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపిన దృష్ట్యా మండల ప్రత్యేక అధికారులు తహసిల్దార్లు, ఎంపీడీఓలు, ఎం పి ఓ లు, పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని ఐదు మండలాల్లో 80 ముంపు ప్రాంతాలను గుర్తించామని చెరువులు వాగుల దగ్గర ఉన్నటువంటి సుమారుగా 1000 నుండి 2000 మందిని పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని తెలిపారు. వరద ముంపుకు గురవుతున్న వాజేడు, వెంకటాపురం, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయి గూడెం మండలాలలో 135 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. దీనితోపాటు సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాల్లో లక్నవరం నుండి రెండు బోట్లను సమకూర్చుకున్నామని అదేవిధంగా ఎన్డీ ఆర్ఎఫ్ టీంతో పాటు నాలుగు బోట్లు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. గోదావరి పరిహార ప్రాంతాలలోని గ్రామాలకు గోదావరి జలాలతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నూతన పరిజ్ఞానంతో కరకట్ట నిర్మాణంలో చేపట్టడం జరుగుతుందని, ప్రస్తుత సమయంలో ఎగువేల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి ఉధృతి పెరిగిన దృశ్య ముంపు గ్రామాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గత పక్షం రోజుల క్రితమే మంత్రి సీతక్కతో కలిసి కరకట్ట నిర్మాణ పనులను పరిశీలించడం జరిగిందని, దానికి సంబంధించిన పనులు ప్రారంభించడానికి అధికారులు సంబంధిత కాంట్రాక్టర్ సిద్ధంగా ఉన్నారని, నూతన పరిజ్ఞానంతో నిర్మించే ఈ పనులు శాస్త్రంగా ఉండబోతున్నాయని అన్నారు. జిల్లాలోని పలు లోతట్టు ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేయడమే కాకుండా వారికి నెలకు సరిపడే నిత్యవసర వస్తువులను సిద్ధం చేశామని, అత్యవసర సమయాలలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి బోట్లను ఏర్పాటు చేయడమే కాకుండా ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను నియమించామని ఆయన తెలిపారు. వీటితోపాటు అగ్నిమాపక సిబ్బంది సిద్ధంగా ఉన్నారని వివరించారు. గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో కరకట్ట కొట్టుకపోకుండా నూతన నిర్మాణం ఎంతగానో దోహదపడుతుందని, రానున్న రోజులలో గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని వివరించారు. జిల్లాలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాకాలంలో ఎమర్జెన్సీ బృందాలను అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. అత్యవసర సేవలకు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనలు మేరకు రానున్న ఐదు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ సమయంలో వర్షం వస్తుందో తెలీదు కాబట్టి ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పొంగి పొర్లే నది నాలాలు దాటకుండా గ్రామాలలో టాంటాం ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పొంగిపొర్లే వాగులు, రహదారుల్లో ప్రజలు రవాణా చేయకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేయాలని సూచిక బోర్డు ఎర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ప్రజలు అత్యవసర సేవలకు తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ కార్యదర్శులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు ఐటిడిఏ ఏటూరునాగారంలో కంట్రోల్ రూమ్ సెల్ నెంబర్. 6309842395. ల్యాండ్ లైన్ నెంబర్ 08717-293246 లకు సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమయమైయ్యే ప్రాంతాల సమస్యకు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వరద ఉధృతి ఎక్కువ ఐతే వెంటనే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రజలు సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డి సి ఎస్ ఓ రాంపతి, ఇర్రిగేషన్ ఈ ఈ జగదీశ్వర్, కాంట్రాక్టర్, తహసిల్దార్ జగదీష్, ఎంపి డి ఓ రాజ్య లక్ష్మి, ఎంపి ఓ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు





ఆత్మకూర్, జులై 19 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లాలో ప్రముఖ ఆధ్యాత్మిక సాయి క్షేత్రమైన ఆత్మకూర్ శ్రీ సాయిబాబా మందిరంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించుటకు మందిర కమిటీ ఏర్పాట్లు చేస్తోంది. జ్ఞానంధకారాన్నీ పారద్రోలి మనలో జ్ఞాన జ్యోతులు వెలిగించి ముక్తి మార్గం వైపు నడిపే గురువును పూజించే ఏకైక దినం గురు పౌర్ణమి. ప్రతి ఏటా ఆషాడ శుద్ధ పౌర్ణమి రోజున జరుపుకునే ఈ పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఉదయం సుప్రభాతం, కాకాడ హారతి, శ్రీ విఘ్నేశ్వర, నందీశ్వర, దత్తాత్రేయ,, సంతాన నాగదేవత, రామ్ పరివార్, శిరిడి సాయినాధులకు పంచామృత అభిషేకం అనంతరం చావడి ఉత్సవం అర్చన మంగళం హారతి మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం ధూప హారతి శ్రీ సత్య సాయి భజన రాత్రి శేజారతి వంటి పలు పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నామని వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గురు పౌర్ణమి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

# మానవత్వం చాటుకున్న తూడి బ్రదర్స్





వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, జూలై 19 (తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండల,గ్రామంలో నిరుపేద కుటుంబంనికి చెందిన సింగిరెడ్డి గిల్లి రాములు అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందగా ఇట్టి సమాచారనీ పెద్దమందడి కాంగ్రెస్ నాయకులు, వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి సోదరుడైన పెద్దమందడి కాంగ్రెస్ సమన్వయకర్త తూడి శ్రీనివాసరెడ్డి కి సమాచారం ఇవ్వగా, వెంటనే ఆయన స్పందించి, మృతుడి కుటుంబనికి ప్రాగడ సంతాపం తెలుపుతూ 10,000 రూపాయలు దహన సంస్కారాల కొరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల చేతుల మీదగా కుటుంబాసభ్యులకు ఆర్థిక సహాయం అందించడంతో కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వెంకటస్వామి,మాజీ సర్పంచ్ వెంకటస్వామి మరియు మాజి స్కూల్ చైర్మన్ సూర్య రవి మరియు మాజీ ఎంపీటీసీ బుచ్చన్న వార్డ్ నెంబర్లు రామాంజనేయులు మరియు నందిమల్ల కురుమన్న, ఉషన్న యాదవ్, టిఎంఆర్ నాయకులు ఎస్ రాఘవేందర్ ,గట్టు రాజశేఖర్, బోయ స్వామి, నీలం రవి సాయి బాబు, హనుమంతు, కేశవులు గారు,కృష్ణయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులున్నారు.

# బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే





వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, జూలై 19 (తీన్మార్ న్యూస్): గురువారం పెద్దమందడి మండలం జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన ప్రశాంత్ ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి మృతి చెందాడంతో, విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వనపర్తి జిల్లా ఆస్పత్రి మార్చురీ వద్ద కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రశాంత్ (34వయస్సు) మృతి చెందడంతో భార్య లక్ష్మి చిన్నారులు కుమారుడు కుమార్తెలు పోజీవితం ఆగమ్య గోచరంగా మారిందని గ్రామస్తులు చెప్పడంతో చెల్లించి పోయిన ఎమ్మెల్యే కుటుంబానికి తగిన సహాయం చేస్తమని వారికి భరోసా కల్పించారు. అదేవిధంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బుద్ధారం గ్రామానికి చెందిన భీమయ్య, పెద్దగూడెం బాలమ్మ, ప్రమాదంలో గాయపడ్డ రాములు, మోజర్ల తిరుపతమ్మ, వనపర్తి చెందిన తిరుపతయ్య, పెద్దమందడి గ్రామానికి చెందిన చెన్నయ్యలను ఆయన పరామర్శించి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి



మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్,సత్య శీల రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దమందడి. ఎస్.ఐ శివకుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# ఇరిగేషన్ శాఖలో పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

## విఆర్ఎ జేఏసీ చైర్మన్ బి.శ్రీనివాసులు



ఆత్మకూర్, జులై 19 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా స్థానిక ఇరిగేషన్ కార్యాలయంలో లస్కర్ బై హెల్పర్లుగా పనిచేస్తున్న గత వీఆర్ఏలకు 2023 సంవత్సరం నుండి 2024 వరకు ఐదు నెలలకు సంబంధించిన సప్లిమెంటరీ జీతాలు ఇప్పటివరకు అందలేదని వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం పూర్వ వీఆర్ఏ జేఏసీ చైర్మన్ బి.శ్రీనివాసులు అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు సమస్యలను త్వరగా పరిష్కరించాలని తమ ఆవేదన వ్యక్తం చేశారు.

# కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా పార్టీ అధ్యక్షులు



వెంకటాపూర్, జులై 19 (తీన్మార్ న్యూస్): వెంకటాపూర్ మండల కేంద్ర మాజీ సర్పంచ్ గడ్డమీది దేవేందర్ తల్లి అయినా గడ్డమీది సారమ్మ ఇటీవల మరణించగా విషయం తెలుసుకొని ఈరోజు అతని కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ జెడ్పిటిసి గై రుద్రమదేవి అశోక్ సీనియర్ నాయకులు ప్రదీప్ రావు సత్యనారాయణ చంటి భద్రయ్య కోగిల మహేష్ నర్ర భద్రయ్య జహీర్ పాషా గడ్డమీద భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ రుణమాఫీ మంజూరు చేయాలి

**– రేషన్ కార్డుకు సంబంధం లేకుండా రుణమాఫీ చేయాలి**

**– రాష్ట్ర జేఏసీ కన్వీనర్ మండ్ల రామకృష్ణ**



ఆత్మకూర్, జులై 19 (తీన్మార్ న్యూస్): రైతు రుణమాఫీ సంబరాలు ఎందుకు జరుపుకుంటున్నారో చెప్పాలని రాష్ట్ర జేఏసీ కన్వీనర్ రైతు మండ్ల రామకృష్ణ అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రుణాలు తీసుకున్న ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ మంజూరు చేయాలి రెన్యువల్ చేసుకున్న వారికి మాత్రమే రైతు రుణమాఫీ మంజూరు చేయడం సరైనది కాదని ప్రతి ఒక్కరికి రైతు రుణమాఫీ వర్తింపచేయాలని రేషన్ కార్డులు ఉన్న వారికి మాత్రమే రైతు రుణమాఫీ చేయడం సరైనది కాదని ఆయన అన్నారు. రుణమాఫీలో కోత పెట్టి రైతులను మోసం చేసినందుకా రైతుబంధు నిధులే రుణమాఫీ కోసం మళ్ళించినందుకా ఖరీఫ్లో రైతులకు క్రాప్ హాలిడే ఇచ్చినందుకా 2018 12వ తేదీ నెల నుంచి కాదు 2018 కన్నా ముందుగా తీసుకున్న రైతులకు కూడా బ్యాంకులో రుణము తీసుకున్న ప్రతి రుణమాఫీ చేయాలి రుణము ఎప్పుడు తీసుకున్నామన్నది కాదు రైతులు రుణము ఎప్పుడు తీసుకున్న రుణమాఫీ మంజూరు చెయ్యాలని ఆయన కోరారు. రైతులకు 15000 ఇచ్చినందుకా సంబరాలు ఎందుకు తెలంగాణ రైతంగానికి చెప్పాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# జవహర్ నగర్ లో కుక్కల బెడద

**టోల్ ఫ్రీ నెంబర్కు ఫోన్ చేయండి**

**కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి**



జవహర్ నగర్, జులై 19 (తీన్మార్ ప్రతినిధి): కుక్కల బెడద, వర్షాకాలం దృష్ట అత్యవసర సమయంలో ప్రజలు కార్పొరేషన్లోని టోల్డీ నెంబర్లకు ఫోన్ చేసి సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ తాజ్మోహన్రెడ్డి కోరారు. జవహర్నగర్ కార్పొరేషన్ కార్యాయలయంలో శుక్రవారం నుంచి టోగ్రఫ్రీ నెంబర్ను ప్రారంభిస్తున్నామని కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కుక్కల బెడద నుంచి ప్రజలు తమను తాము ఎలా రక్షించుకోవాలి వివరించారు. ప్రతి డివిజన్లో కుక్కలను పట్టుకోవడం జరుగుతుందని, ప్రజలు ఫిర్యాదు చేయాలనుకుంటే శానిటరీ ఇన్స్పెక్టర్ కృష్ణప్ప 8074064746, ఎన్విరాన్ మెంట్ ఇంజినీర్ సందీప్ 9963996908 నెంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలన సేవ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**ప్రజా పాలన సేవా కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**



గోవిందరావుపేట, జులై 19 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రజా పాలన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలు రాని దరఖాస్తుదారులు ప్రజా పాలన సేవా కేంద్ర ద్వారా డేటా సవరణ( కరెక్షన్) చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం గోవిందరావు పేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసి, ప్రజా పాలన దరఖాస్తులు పరిష్కరిస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి, ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించిన విషయం విదితమే. పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పథకాలు పొందలేకపోతున్న అర్హులైన వారికి లబ్ది చేకూర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రజాపాలన సేవా కేంద్రాలను కొనసాగిస్తోందని అన్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ దరఖాస్తుదారులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని 10026 దరఖాస్తులను గ్రామపంచాయితీల వారీగా డేటా తయారు చేసి గ్రామ పంచాయితిలలో ముందస్తు సమాచారం తెలిపి సంబంధిత గ్రామాల్లో ఒక రోజు సేవా కేంద్రం ఏర్పాటు లోపాలను సవరించి, పరిష్కారానికి ఆస్కారం ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. సాంకేతిక సమస్యలతో కూడిన దరఖాస్తుల సమగ్ర వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. అర్జీదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలపై సానుకూలంగా స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి ఓ సాజిదా బేగం, సీనియర్ అసిస్టెంట్ దుర్గేష్, జూనియర్ అసిస్టెంట్ ఇక్బాల్, ఆపరేటర్ ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న బిసి బాలుర వసతి గృహం

**పట్టించుకోని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు**




వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, జూలై 19 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా పెద్దమందడి మండల పరిధిలోని బిసి బాలుర వసతి గృహం శిథిలావస్థకి చేరుకుంది. వర్షాకాలం కావడంతో చుట్టూ పరిసరాల ప్రాంతాల గుంతలలో వర్షపు నీలు నిల్వచేరి, దోమలు బెడత ఎక్కువై విద్యార్థులు, అనారోగ్యాల పాలై అవస్థపడుతున్నారు. ఏడ తెరిపి కురుస్తున్న ముసురు వర్షాల వల్ల,వసతి గృహ భవనం పైకప్పు, చుట్టూ గోడలు చిల్లు పడి నీటి తేమ గదిలోకి చేరతుంది. అది ఎప్పుడు కూలుతుందో అని విద్యార్థులు వారి తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. భవనం పై కప్పు శత్తూ లేకపోవడంతో, వర్షపు నీరు నేరుగా గదిలోకి చేరి చిత్తడిగా మారాయి, ఇది ఇలా ఉండగా చుట్టు కాంపౌండ్ వాల్ లేకపోవడంతో, విద్యార్థులు స్కూల్ కి వెళ్ళక కుక్కలు, పందులకు నివాస గృహంల మారింది, ప్రక్కనే బై పాస్ రోడ్డు ఉన్నందున, విద్యార్థులు ఆదివార సెలవులో ఆడుకోవటానికి దగ్గరలో ఉన్న ప్రభుత్వ కళాశాల మైదానంలోకి ఒక్కొకరు రోడ్డు దాటే తరుణంలో పమాధం పొంచి ఉంది, కాంపౌండ్ ఉంటే విద్యార్థులు అందరు ఓకె సారి మైదానానికి చేరుకుంటే ఎటువంటి ఇబ్బందీ ఉండదు అని, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు విద్యార్థులకు పొంచి ఉన్నా ప్రమాధని, వారి భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని బాలుర వసతి గృహ భావనని పట్టించుకోని బాగు చేయాలని తల్లితండ్రులు కోరుతున్నారు.

# నిరుద్యోగ నిర్మూలనకై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి

**రూ.22 కోట్లతో ఐటీ టవర్**

**600 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణాలకు ప్రతిపాదనలు**

**సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల**



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, జూలై 19 (తీన్మార్ న్యూస్): మొదటి నుంచి విద్యాపర్తిగా ఎంతో ప్రాశస్త్యం కలిగిన వనపర్తి నియోజకవర్గం శుక్రవారం నిరుద్యోగులపాలిట వర ప్రధాయినిగా మారుతుందని చెప్పవచ్చు. ఉన్నత చదువులను అభ్యసించి ఉపాధి కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులను, నిరుద్యోగలను దృష్టిలో ఉంచుకొని వనపర్తి నియోజకవర్గ పరిధిలో రూ. 22 కోట్లతో ఐటీ టవర్ నిర్మాణానికి, శ్రీరంగాపురం మండలం కంబల్లాపురం, తాటిపాముల గ్రామ శివారులలో 600 ఎకరాలలో ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణాలకు సంబంధిత శాఖ మంత్రి గారైన దుద్దిల్ల శ్రీధర్ బాబుకి, ఎంపీ డాక్టర్ మల్లురవికి ప్రతిపాదనలు అందించారు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అందుకు సానుకూలంగా స్పందించిన వారు వనపర్తి నియోజకవర్గ పరిధిలో చేపట్టే నిర్మాణాలను వేగవంతంగా మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల అభివృద్ధిలో రాష్ట్రస్థాయిలోనే ముందు వరసలో నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# సబ్ పోస్టుమాస్టర్ కు ఘనంగా సన్మానం



గరిడేపల్లి, జూలై 19 ( తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ ఆఫీస్లో గత మూడు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న సబ్ పోస్ట్ మాస్టర్ ధారావత్ చందులాల్ నాయక్ ను మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామీణ తపాలా ఉద్యోగులు సీనియర్ ఏబిపిఎం చలిగంటి పుల్లారావు అధ్యక్షతన శుక్రవారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన పోస్టుమాస్టర్లు, పిఏలు ప్రతాప్ సింగ్, ఖాజావలి, రాంరెడ్డి, సిరాజుద్దీన్ లు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా చందులాల్ సబ్ పోస్ట్ మాస్టర్ గా మండలంలో సేవలు అందించారని తాను మృదు స్వభావి, సౌమ్యుడని కొంతకాలం ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ విధులను సక్రమంగా నిర్వహించే వారిని కొనియాడారు ఉద్యోగికి బదిలీలు సహజమని అన్నారు ఇక్కడి నుండి గుడిబండ సబ్ పోస్ట్ ఆఫీస్ కి బదిలీపై వెళ్తుండగా అక్కడ కూడా విధులను సక్రమంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. వివిధ గ్రామాల బీపీఎంలు మాట్లాడుతూ తమకు విధుల పట్ల అంకిత భావాన్ని నేర్పించే వారిని అన్నారు వారు ఎక్కడ ఉద్యోగం చేసిన ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు అనంతరం శాలువాలు కప్పి, పూలదండలతో సన్మానించి బహుమతులను అందించారు ఈ కార్యక్రమంలో బిపిఎంలు చంద్రయ్య, తిరపయ్య, బలరాం, సంజీవ్, శ్రీయాంక, రాంబాబు, తేజ్, రమ్య, అంజయ్య, ఏబీపీఎంలు శ్రీను నాయక్, సైదులు, వనజ, కవి శ్రీలేఖ, సంధ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ లను బీసీఏలో చేర్చాలి

**గోడ పత్రిక విడుదల చేసిన ముదిరాజ్ మహాసభ నాయకులు**



పెబ్బేరు, జూలై 19 (తీన్మార్ న్యూస్): ముదిరాజ్ లను బీసీడి నుండి బీసీఏలో చేర్చాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ పెబ్బేరు మండల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం పెబ్బేరు పట్టణ కేంద్రంలో ముదిరాజులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అలాగే బీసీ డి,నుంచి బీసీ ఏలోకి మార్చాలని గోడ పత్రిక విడుదల చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడారు. మత్స్య సహకార సంఘం రాష్ట్ర ఛైర్మన్ పదవి ముదిరాజ్ లకే ఇవ్వాలని అన్నారు. మత్స్యకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ముదిరాజ్ లను బీసీడి, నుంచి బిసిఏ లోకి మార్చాలని డిమాండ్ చేశారు.

# సామాన్య కాంగ్రెస్ నాయకులకు చైర్మన్ గా గుర్తింపు

మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జులై 19 (తీన్మార్ న్యూస్): దేవరకద్ర నియోజకవర్గం మదనాపురం మరియు దేవరకద్ర మార్కెట్ యార్డ్ ల నూతన కమీటీలకు ఆమోదం తెలిపి,జీవో విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం. వనపర్తి జిల్లా మదనాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన కొత్తకోట మున్సిపాలిటీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పల్లెపాగు ప్రశాంత్.మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన చిన్న చింతకుంట మండలం కురుమూర్తి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కథలప్ప. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని, కాంగ్రెస్ పార్టీ జెండా విడవకుండా పనిచేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పల్లెపాగు ప్రశాంత్, కథలప్ప ని నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకమైన రెండు అతిపెద్ద మార్కెట్ యార్డ్ లకు చైర్మన్లుగా, మిగితా నాయకులను డైరెక్టర్లుగా నియామకం చేయించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి కి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల తరుపున ధన్యవాదాలు తెలిపారు.



the following members for a period of Two Years from the date of issue of this order or till further orders issued whichever is earlier.

| Sl. No. | Name of and Father's Name S/Sri/Smt. | Proposed as |
|---|---|---|
| 1 | M.Katalappa S/o Mallaiah | Chairman |
| 2 | S.Hanmanth Reddy, S/o Chowdar Reddy | Vice-Chairman |
| 3 | Y.Rajendra Reddy, S/o Y.Venkat Reddy | Member |
| 4 | A.Chinna Ushanna Goud, S/o A.Chinna Yelanna Goud | Member |
| 5 | Kurva Srinivasulu, S/o Balappa | Member |
| 6 | G.Mogilanna, S/o Laxmaiah | Member |
| 7 | Bakka Ramulu, S/o Venkanna | Member |
| 8 | K.Laxma Reddy, S/o Sai Reddy | Member |
| 9 | K.Thirupathi Reddy, S/o Kista Reddy | Member |
| 10 | Gopi Ramaswamy, S/o Gopi Kistaiah | Member |
| 11 | Islavath Muthyalamma, D/o Chander Naik | Member |
| 12 | Saddam Hussain, S/o Shabbir | Member |
| 13 | P.Srinivasulu, S/o Balaswamy | Member |
| 14 | G.Gopal, S/o Thimmanna | Member |
| 15 | Chairman, PACS, Chinna Chintha Kunta | Member |
| 16 | District Marketing Officer, Mahabubnagar District | Member |
| 17 | Assistant Director of Agriculture, Devarakadra | Member |
| 18 | Special Officer, Grampanchayath, Devarakadra | Member |

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

M.RAGHUNANDAN RAO,
APC & SECRETARY TO GOVERNMENT.

To
The Commissioner, Printing, Stationary & Stores, Purchase (Printing Wing), Telangana State, Hyderabad for publication of notification in extraordinary issue of Telangana State Gazette.
The Director of Agricultural Marketing, Hyderabad.
The Agricultural Market Committee, Devarakadra, Mahabubnagar District through Director of Agricultural Marketing, Hyderabad.
Copy to:
The Collector and District Magistrate, Mahabubnagar District.
The PA. to Minister for Marketing.
The P.A. to APC & Secretary to Government.
SF/Sc.

// FORWARDED :: BY ORDER//

SECTION OFFICER

# జిల్లాలోని మత్స్యకారులు అందరికీ విజ్ఞప్తి

**గోదావరి పరివాహక ప్రాంతంలో అప్రమత్తంగా ఉండాలి**

**మత్స్యకారులు ఎవరు కూడా చేపల వేటకి వెళ్లరాదు**

**ప్రకటన విడుదల చేసిన జిల్లా మత్స్యకార అధికారి**



ములుగు, జులై 19 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లాలోని మత్స్యకారులు అందరికీ విజ్ఞప్తి ఏమనగా రాగాల రెండు మూడు రోజులు భారీ వర్షాలు కారణంగా గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న మత్స్య కారులు అప్రమత్తంగా ఉండాలని కోరడమైనది. మత్స్యకారులు ఎవరు కూడా చేపల వేటకి వెళ్లరాదు. భారీ వర్షాల సూచన ప్రకారం చేపల వేట నిషేధించబడినది ఎవరు కూడా చెరువులు, వాగులు, కాలువులు దగ్గరకు చేపల వేటకి వెళ్లకూడదని మరియు సరదాగా ఈత కొట్టడానికి గాని వెళ్లకూడదని హెచ్చరిస్తున్నము. చెరువులు మరియు కుంటల దగ్గర చేపల కోసం జాలీలు, వలలు కానీ అమర్చిన యెడల తక్షణమే వాటిని తొలగించవలసిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. దీన్ని పాటించని యెడల మత్స్యకారుల యొక్క లైసెన్సు మరియు సంఘాల యొక్క రిజిస్ట్రేషన్ రద్దు చేయబడనని తెలియజేయబడుతుంది. ముఖ్యంగా గోదావరి ప్రవాహిక మండలాల్లో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ జారీ చేస్తున్నాం. మీ యొక్క గ్రామపంచాయతీ పరిధిలో టామ్ టామ్ ద్వార చేపల వేటకు వెళ్లరాదని అందరినీ అప్రమత్తం చేయవలసిందిగా మత్స్య శాఖ వారు కోరుచున్నారు.

# పేదలకు వరం కల్యాణలక్ష్మి పథకం

**వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**



పెబ్బేరు, జులై19 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం పేదలకు వరం లాంటిదని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు.శుక్రవారం పెబ్బేరు మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదన్నారు. కార్యక్రమంలో అధికారులు స్తానిక మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారీగా పెరిగిన బంగారం ధరలు

గ్రాముల బంగారం ధర రూ.75 వేలు...కిలో వెండి ధర రూ.1,00500కు

ముంబై : దేశంలో మళ్లీ బంగారం ధరలు పెరుగుతున్నాయి. ఇప్పటికే తులం బంగారం 74 వేల రూపాయలకు చేరుకున్న సంగతి తెలిసిందే. బుధవారం మరోసారి భారీగా బంగారం ధరలు పెరిగాయి. దేశంలో 22 క్యారెట్ల 10 గ్రాముల(తులం) బంగారం ధర రూ.900 పెరిగి రూ.68,750కు చేరుకోగా.. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.980 పెరిగి రూ.75వేలకు చేరింది. ఇక, వెండి ధరలు కూడా పరుగులు పెడుతున్నాయి. కేజీ వెండి ధర రూ.1000 పెరిగి రూ.96వేలకు చేరుకుంది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో పసిడి, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం..హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల 10 గ్రాముల(తులం) బంగారం ధర రూ.68,750గా ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.75గా ఉంది. ఇక, కిలో వెండి ధర రూ.1,00500కు చేరుకుంది. విజయవాడలోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

# బిఆర్ఎస్ చెప్పే దొంగ మాటలు రైతులు నమ్మొద్దు

## తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా చేసింద్రు
## కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమే
## దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి




మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జూలై 19 (తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ పార్టీ దొంగలు చెప్పే దొంగ మాటలను రైతులు ప్రజలు ఎవరు నమ్మొద్దని, దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఒకేసారి రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసిన చరిత్ర లేదని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం మరియు కొత్తకోట మండలం రైతులు నిర్వహించిన రైతు రుణమాఫీ సంబరాలు ట్రాక్టర్ల,ఎడ్లబండ్ల ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్న ఎమ్మెల్యే జియంఆర్. మదనాపురం మండల కేంద్రం నుండి కొత్తకోట చౌరస్తా వరకు రైతు రుణమాఫీని హర్షిస్తూ దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి నాయకత్వంలో రైతులు,రైతు సంఘాల నాయకులు ట్రాక్టర్లు, ఎద్దుల బండితో ర్యాలీని నిర్వహించి ఘనంగా సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి స్వీట్లు పంచుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మదనాపురం కొత్తకోట రహదారి వెంట పంట పొలాల్లో మహిళ రైతులు,రైతు కూలీలతో కలసి రుణమాఫీ గురించి చర్చించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా రుణమాఫీ పై హర్షం వ్యక్తం చేసిన మహిళ రైతులు, అనంతరం వారితో కలిసి ఉత్సాహంగా నాట్లు వేసిన ఎమ్మెల్యే జియంఆర్. ఈ సందర్భంగా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో కార్నర్ మీటింగ్ లో జిఎంఆర్ మాట్లాడుతూ దేశంలో రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీని చేయడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. లోకసభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్?లో భాగంగా రైతులకు ఇచ్చిన రుణమాఫీని రైతు బిడ్డ సీఎం రేవంత్ రెడ్డి అమలు చేశారని అన్నారు. ఆగస్ట్ 15 నాటికి రూ.2 లక్షల రుణం తీసుకున్న రైతులందరికీ మాఫీని చేస్తామన్నారు. రైతును రాజు చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పం అని తెలిపారు.

70 లక్షల మంది రైతులకు రూ.31 వేల కోట్ల రుణాలు మాఫీ చేయడం దేశ చరిత్రలోనే గొప్ప విషయం సూచించారు. రుణమాఫీని ప్రారంభించిన జులై 18 రైతుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. కేంద్రంలో పదేండ్ల పాలనను పూర్తిచేసుకున్న మోదీ ప్రభుత్వం.. దేశంలో పెద్ద, పెద్ద కార్పొరేటర్లకు లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసింది కానీ ఏ ఒక్క రైతుకు రూపాయి రుణమాఫీ కూడా చేయలేదని, పైగా రైతులు అడిగిన కనీస మద్దతు ధర కూడా ఇవ్వకుండా, వారి గొంతు నొక్కిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పదేండ్లు పాలించిన కేసీఆర్ ప్రభుత్వం రూ.28 వేల కోట్ల రుణమాఫీ చేయలేక, ఇచ్చిన మాట నిలుపుకోలేక చేతులెత్తేశారని విమర్శించారు. తమ ప్రభుత్వం రుణమాఫీ ప్రారంభించడంతో మతిభ్రమించి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని, రైతులెవ్వరు ఆ దగుల్బాజీ మాటలు పట్టించుకోవద్దని తెలియజేశారు. రైతు భరోసా పై అభిప్రాయ సేకరణ పూర్తవగానే త్వరలోనే రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలో వేస్తామని, ఇప్పటికే ఉచిత బస్సు హామీ, 500 కే సిలిండర్,10 లక్షల ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, ఆగస్టు నెల నుండి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని మరోసారి ఇది రుజువైందని తెలిపారు. గతంలో రుణమాఫీ అమలు చేస్తామని బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు కాలయాపన చేసిందని ఆయన మండిపడ్డారు. వ్యవసాయం దండుగ కాదు, పండుగ అని నిరూపించామని హర్షం వ్యక్తం చేశారు.తన 16 ఏళ్ల రాజకీయ ప్రయాణంలో మరుపురాని రోజు ఇది అని,రుణమాఫీ చేసే భాగ్యం తనకు కలిగిందని అన్నారు. సమస్యలు తలెత్తితే బ్యాంక్ అధికారులను సంప్రదించాలని, బ్యాంకు అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని, వ్యవసాయ శాఖ అధికారులు రైతు రుణమాఫీకి అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతాలు కూడా సరిగా ఇవ్వలేదని, తమ ప్రభుత్వం ఒకటో తారీఖున జీతాలు ఇస్తోందని, సంక్షేమ కార్యక్రమాలకు ఏడు నెలల్లో రూ.29 వేల కోట్లు ఖర్చు చేశామని, రైతు రుణమాఫీ దేశానికి తెలంగాణ మోడల్ ఆదర్శంగా ఉండబోతుందని, ఎనిమిది నెలల్లో రుణమాఫీ హామీని నెరవేర్చి దేశంలోనే తలెత్తుకునేలా చేశామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని దేవరకద్ర రైతులకు ఈరోజు పెద్ద పండుగ అని ఆయన అన్నారు. దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు అని ఆయన అన్నారు. ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తున్న తెలంగాణ వైపు దేశం మొత్తం ఆశ్చర్యంగా చూస్తుందన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఒకేసారి రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసిన చరిత్ర లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభజన తర్వాత ధనిక రాష్ట్రాన్ని బిఆర్ఎస్ చేతుల్లో పెట్టినప్పటికీ లక్ష రూపాయలు రుణమాఫీని నాలుగు విడతల్లో ఐదు సంవత్సరాల్లో చేశారని ఆయన ఆరోపించారు. 2018లో మరోసారి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ లక్ష రుణమాఫీని ఐదేళ్లలో కూడా చేయలేకపోయిందన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి రూ.7 లక్షల కోట్ల అప్పుతో ఈ రాష్ట్రాన్ని తమకు అప్పచెప్పినప్పటికీ రూపాయి, రూపాయి పోగేసి నిబద్ధతతో ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ అమలు చేసి చూపిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, రైతు కూలీలు,రైతు సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు



నేరేడుచర్ల, జులై 19 (తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మండలంలోని మేడారం గ్రామములో రైతు తాళ్లూరి రమాదేవి వ్యవసాయ భూమిలో ఆయిలపామ్ మెగా ప్లాంటేషన్ జరిగినది ఇట్టి కార్యక్రమానికి జిల్లా మేనేజర్ హరీష్, హుజుర్నగర్ ఫీల్డ్ ఆఫీసర్ సాయి, నేరేడుచర్ల మండల్ ఫీల్డ్ అసిస్టెంట్ నందిపాటి సురేష్ రైతులు రైతులకి పామాయిల్ సాగుపై అవగాహన మరియు లాభదాయకం గురించి రైతులకు వివరించారు తదితరులు పాల్గొన్నారు.

# బాసర ట్రిబుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థిని లక్ష్మిప్రియ




నేరేడుచర్ల, జులై 19 (తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మండల కేంద్రంలోని శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన చందా లక్ష్మీ ప్రియ, తండ్రి ఆంజనేయులు 2024 సంవత్సరానికి గాను రాజీవ్ గాంధీ యూనివర్సిటీ అఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ, నిర్మల్ జిల్లా బాసర,ట్రిబుల్ ఐటీలో సీటు సాధించినది. శ్రీవాణి పాఠశాలలో చదివిన ఈమె పదవ తరగతిలో 10 జిపిఏ సాధించి%శీ%ది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కొనతం సీతారాం రెడ్డి మాట్లాడుతూ, కార్పోరేట్ స్థాయి విద్యకు దీటుగా గ్రామీణ ప్రాంతంలోని తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం తమ పాఠశాలకు గర్వకారణమని, ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన లక్ష్మీ ప్రియకు తన అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పట్టణ ప్రముఖులు శ్రేయోభిలాషులు ఆమెను అభినందించారు.

# కనీస వేతనం రూ. 18 వేలివ్వాలి

**- ఎమ్మెల్యేల ఇండ్లు, క్యాంప్ ఆఫీసులను ముట్టడించిన ఆశాలు**

**- సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ : తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు**



కనీస వేతనం రూ.18 వేలుగా నిర్ణయించి.. ప్రతి నెలా 1వ తేదీనే వేతనాలు చెల్లించాలని, ఆశాలకు పరీక్ష పెట్టే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గురువారం ఎమ్మెల్యేల ఇండ్లు, క్యాంప్ ఆఫీసులను ముట్టడించారు. భారీ ర్యాలీ తీశారు. వినతిపత్రాలు అందజేశారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యేలు.. అసెంబ్లీలో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామ ని హామీ ఇచ్చారు. నల్లగొండ జిల్లా దేవరకొండలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌కు వినతి పత్రం అందజేశారు. నల్లగొండ ఎమ్మెల్యే, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఆశాలు వినతి పత్రం అందజేశారు. మిర్యాలగూడలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి, మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. మహబూబ్‌నగర్ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డికి, డీఎంహెచ్వో డాక్టర్ కృష్ణకు, కలెక్టర్ ఏవో శంకర్‌కు వేర్వేరుగా వినతి పత్రాలు ఇచ్చారు. జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో పీఏ రామకృష్ణకు, జడ్చర్ల మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్యాలయ అధికారి పరశురాములుకు వినతిపత్రం ఇచ్చారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో పీఏ సందీప్‌కు వినతిపత్రం అందించారు. జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మున్సిపల్ పార్క్ ముందు ధర్నా నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ అక్కడికి వచ్చి.. త్వరలో జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. దమ్మపేట మండలం గండుగులపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎవరూ అందుబాటులో లేకపోవడంతో గోడకు వినతి పత్రం అంటించారు. మణుగూరులో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి కార్యాలయం వద్ద పీఏకు వినతిపత్రాన్ని అందజేశారు. జగిత్యాలలో ఆశాలను అడ్డుకున్న పోలీసులు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ఆశాలువెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇవ్వకుండా వెళ్లేది లేదని ఆశాలు పట్టుబట్టడంతో కార్యాలయానికి కొంత దూరంలోనే ఎమ్మెల్యే పీఏకు వినతిపత్రం ఇప్పించారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఆశావర్కర్లు నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్‌పటేల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కరోనా కాలంలో ఆశా వర్కర్లు ఎంతో కష్టపడ్డారని, వారి సేవలను గుర్తించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఆశా వర్కర్‌లకు న్యాయం చేస్తామన్నారు. నిజామాబాద్ నగరంలో గాంధీచౌక్ నుంచి అర్బన్ ఎమ్మెల్యే ఇంటి వరకు ర్యాలీ చేపట్టి ధర్నా చేశారు. ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణకు వినతిపత్రం అందజేయగా.. అసెంబ్లీలో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. బాన్సువాడలో అంబేద్కర్ చౌరస్తా నుంచి ర్యాలీగా వెళ్లి పోచారం శ్రీనివాస్ ఇంటి ఎదుట బైటాయించి ఆయనకు వినతిపత్రం అందజేశారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.అదే విధంగా నిజామాబాద్ రూరల్, బోధన్, కామారెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యేల ఇండ్ల ఎదుట, క్యాంప్ కార్యాలయాల ఎదుట ఆశాలు బైటాయించి, వినతిపత్రాలు అందజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యేల క్యాంప్ ఆఫీస్‌ల ఎదుట ధర్నా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు వినతిపత్రాలు అందజేశారు. వికారాబాద్ జిల్లా తాండూరులో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఆశాలు నిరసన తెలిపారు.

# బొగ్గుబావుల వేలం రద్దు చేయాలి కదిలిన కార్మిక సంఘాలు

**- రాజ్‌భవన్ ముట్టడికి యత్నం**

**- అడ్డుకున్న పోలీసులు**

**- ఖైరతాబాద్, నెక్లెస్‌రోడ్ వద్దే నేతలను అరెస్టు చేసిన వైనం**

**- ఉద్రిక్తతకు దారితీసిన నిరసన**



హైదరాబాద్: సింగరేణి బొగ్గుబావుల ప్రయివేటీకరణకు నిరసనగా కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు గురువారం చేపట్టిన చలో రాజ్‌భవన్ కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఖైరతాబాద్ మెట్రోస్టేషన్, నెక్లెస్‌రోడ్ ఎంఎంటీఎస్ రైల్వేస్టేషన్ నుంచి ప్రదర్శనగా రాజ్‌భవన్‌కు బయలుదేరిన నాయకులు, కార్యకర్తలు, సింగరేణి కార్మికులను పోలీసులు ఎక్కడికక్కడే అరెస్టు చేశారు. కనీసం రాజ్‌భవన్ వద్దకొచ్చి నిరసన తెలియజేసే అవకాశం కూడా ఇవ్వలేదు. ఖైరతాబాద్, నెక్లెస్‌రోడ్ వద్ద దొరికిన వారిని దొరికినట్టుగా అరెస్టు చేశారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ యూసుఫ్, ప్రధాన కార్యదర్శి బాల్‌రాజు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌డి చంద్రశేఖర్, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రెబ్బా రామారావు, బీఆర్ఎస్‌కేవీ అధ్యక్షులు జి రాంబాబుయాదవ్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సీతారామయ్య, సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శులు జె వెంకటేశ్, కూరపాటి రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె ఈశ్వర్‌రావు, కోశాధికారి వంగూరు రాములును పోలీసులు అరెస్టు చేసి ముషీరాబాద్, చిక్కడపల్లి, ఎస్ఆర్ నగర్, పంజాగుట్ట, బేగంపేట, గోషామహల్ పోలీసు స్టేషన్లకు తరలించారు.సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ సింరేగణి గనులను ప్రయివేటీకరణ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. తెలంగాణ ఎంపీ జి కిషన్‌రెడ్డికి గనుల శాఖను కేటాయించి హైదరాబాద్ నుంచే వేలంపాటను ప్రారంభించడం విస్మయం కలిగిస్తున్నదని అన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును వేలం పెట్టడాన్ని ఖండించారు. దాన్ని సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని బొగ్గు బావులను సింగరేణికే కేటాయించే వరకూ ఐక్యంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజు మాట్లాడుతూ బ్రిటీష్ కాలం నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వరంగ సంస్థగా సింగరేణి కొనసాగుతున్నదని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డివిడెండ్లు, పన్నుల రూపంలో ఏటా సుమారు రూ.ఎనిమిది వేల కోట్లు చెల్లిస్తున్నదని వివరించారు. సింగరేణిని కాపాడుకోవాలని అన్నారు. ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌డి చంద్రశేఖర్, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రెబ్బా రామారావు, బీఆర్ఎస్‌కేవీ అధ్యక్షులు జి రాంబాబు యాదవ్ మాట్లాడుతూ సింగరేణిని ప్రయివేటుపరం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. సీతారామయ్య, మందా నర్సింహారావు మాట్లాడుతూ మైన్స్ మినరల్ యాక్ట్‌లోని సెక్షన్ 17ఏ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు కేంద్రం బొగ్గు బావులను కేటాయించే అవకాశముందన్నారు. కానీ కేంద్రం కేటాయించకుండా వేలం పాటలో సింగరేణిని పాల్గొనాలంటూ చెప్పడం మోసపూరితమని విమర్శించారు. గతంలో కోయగూడెం, సత్తుపల్లి బొగ్గుబావులను ప్రయి వేటు వారికి ఇవ్వడం వల్ల సింగరేణి నష్టపోయిందని గుర్తు చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బొగ్గు బావుల ప్రయివేటీకరణ వల్ల సింగరేణికి, తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తున్నదని విమర్శించారు. ఈ కార్యక్రమలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు పి శ్రీకాంత్, వై సోమన్న, ఐఎఫ్‌టీయూ నాయకులు ప్రవీణ్, శివబాబు తదితరులు పాల్గొన్నారు.

# రుణాల రెన్యువల్‌లో నిర్లక్ష్యం..

**- గణపురం సహకార సంఘం సొసైటీకి వర్తించని రుణమాఫీ**

**- లబోదిబోమంటున్న రైతులు**

గణపురం: రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్న కొందరు రైతులకు నిరాశే ఎదురైంది. 2018కి ముందు తీసుకున్న రుణాలు మాఫీ కాలేదు. దీనికి అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని రైతులంటున్నారు. జయశంకర్-భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని ప్రాథమిక సహకార సంఘంలో ఒక్క సభ్యుడికి కూడా రుణమాఫీ వర్తించక పోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. గణపురం సొసైటీ పరిధిలో 5,000 మందికి సభ్యత్వాలు ఉన్నాయి. 2,919 మంది రైతులు రూ.8 కోట్లా 85 లక్షల రుణాలు తీసుకున్నారు. ఎన్నికల ముందు రాజకీయ పార్టీలు రుణమాఫీ చేస్తామని చెప్పడంతో రైతులు రెన్యువల్ చేసుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీపై షెడ్యూల్ విడుదల చేసింది. 2018 తర్వాత కంటే ముందు రుణాలు తీసుకున్న వారికి సంబంధిత సహకార సంఘం పాలకపక్షం కానీ, బ్యాంకు అధికారులు కానీ రెన్యువల్ చేసుకోవాలని చెప్పలేదు. దీంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏ ఒక్క రైతుకూ రుణమాఫీ అందడం లేదు. 2018 కంటే ముందు రైతులు రుణాలు తీసుకున్నారు. 2018 సెప్టెంబర్ తో ఆ రుణాలు క్లోజ్ అయ్యాయి. ప్రభుత్వం 2018 నుంచి 2023 వరకు కటాఫ్ డేట్ ఇవ్వడంతో సహకార సంఘంలో ఉన్న రైతులకు రుణమాఫీ వర్తించడం లేదు.

# వాజేడు గుడిసెవాసులకు భద్రత కల్పించాలి

**- స్థలాలకు పట్టాలివ్వాలి**

**- తాగునీరు, విద్యుత్, రోడ్ల సౌకర్యం కల్పించాలి**

**: మాజీ ఎంపీ మిడియం బాబురావు**

**- ఐటీడీఏ కార్యాలయం వద్ద ధర్నా**



ఏటూరునాగారం : ములుగు జిల్లా వాజేడు మండలంలోని పూసూరు గ్రామం సర్వేనెంబర్-11లోని రెవెన్యూ భూమిలో కొంతకాలంగా నివసిస్తున్న నిరుపేద గిరిజనులకు ప్రభుత్వం భద్రత కల్పించాలని మాజీ ఎంపీ మిడియం బాబురావు డిమాండ్ చేశారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వై జంక్షన్ నుంచి ఐటీడీఏ కార్యాలయం వరకు వరద బాధితులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ ధర్నా చేశారు. ఈ సందర్భంగా మిడియం బాబురావు మాట్లాడుతూ.. వాజేడు మండలంలోని గోదావరి తీరం వెంబడి నివసించే గిరిజనులు వరదలు వచ్చినప్పుడల్లా పునరావాసాలకు వెళ్లి తలదాచుకుంటున్నారని అన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం సురక్షిత ప్రాంతాల్లో ఇండ్లు నిర్మించి, అన్ని వసతులూ కల్పించాల్సి ఉందన్నారు. బాధితులు ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 11లో సెప్టెంబర్ 2023 నుంచి గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని చెప్పారు. పలుమార్లు బాధితులు ఐటీడీఏ పీఓలకు మొరపెట్టుకున్నా స్పందన లేదన్నారు. మళ్లీ వరదలు వస్తున్నాయని, వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. గిరిజనులు దోమల బారినపడి విష జ్వరాలతో తల్లడిల్లుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వారికి ఏం జరిగినా ఐటీడీఏ పీఓ, జిల్లా కలెక్టర్లే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి బాధితులకు తాగునీరు, విద్యుత్, రోడ్ల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

# సారాయి పోయెూ.. గంజాయి వచ్చే

హైదరాబాద్: దూల్‌పేట్ అంటే హైదరాబాద్‌లో తెలియనివారుండరు. కళా నైపుణ్యాలతోపాటు సారాయి తయారీగా కొంత కాలం విరాజిల్లింది. సారాయిని తెలంగాణలో లేకుండా ఎక్సైజ్ శాఖ చేసింది. ఇప్పుడు దూల్‌పేట్ అంటే గంజాయికి పెట్టింది పేరుగా మారింది. నాడు సారాయిని తుదిమిట్టిని ఎక్సైజ్‌శాఖ.. ఇప్పుడు దూల్‌పేట్‌లో గంజాయి అనవాళ్లు లేకుండాచేయడానికి అడుగులు కదుపుతోంది. హైదరాబాద్‌ను డ్రగ్స్ ఫ్రీ ప్రాంతంగా చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఈ మేరకు ఎక్సైజ్‌శాఖ, ఎన్‌ఫోర్స్ మెంట్, ఎస్టీఎఫ్, డీటీఎఫ్ ఎక్సైజ్ పోలీసులు రెండు నెలల నుంచి నిరంతరం దాడులు నిర్వహిస్తున్నారు.నిజాం కాలంలో ఉత్తర ప్రదేశ్ నుంచి జీవోనోపాధికి హైదరాబాద్‌కు వలస వచ్చారు.ఈ కుటుంబాల జీవనోపాదికి అనాటి నిజాం ప్రభువు పూర్తిగా సహకరించారు. ఉత్తర ప్రదేశ్ నుంచి వలస వచ్చిన లోదా సామాజిక వర్గీయులే దూళిపేట నివాసులు. సహాసానికి ప్రతీకగా, కళానైపుణ్యానికి వేదికగా, జవనోపాదియే పరమావధిగా దూల్‌పేటలో దశాబ్దాలుగా జీవిస్తున్న ఉత్తరాధిల జీవన విధానం, భక్తిభావం చూస్తే అందరిని ఇట్టే అకట్టుకుంటారు. సకల దేవతల అధిపతి, పరమపూజ్యుడైన గణేష్ వినాయకుడి విగ్రహాల తయారీ దూల్‌పేటలో ప్రధాన ఉపాధి. వినాయకుడితోపాటు అమ్మవారు, ఇతర దేవత విగ్రహాలు తయారీకి దూల్‌పేట ప్రసిద్ధి. విగ్రహాలతోపాటు రాఖీలు, పతంగులు తయారు చేయడంతో పాటు అన్ని రకాలు కులవృతులకు పనులు చేస్తు జీవిస్తు ఉంటారు. దూల్‌పేట ప్రాంతంలో ఐదు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏడు లక్షల మేర జనాభా ఉంటుంది. భక్తి భావంలో జీవించే లోదా ప్రజల్లోకి ఒకప్పుడు సారాయి, ఇప్పుడు గంజాయి పట్టి పీడిస్తున్నాయిధూల్‌పేట్ జీవించే వారు ఎక్కువగా సామాన్య, మధ్యతరగతి ప్రజలే. రెక్కాడితేకాని డొక్కాడని పరిస్థితులు. ఉదయం నుంచి సాయంత్రం కష్టపడి శ్రమకు ఉపశమనంగా మద్యానికి బదులు ఒకప్పుడు నాటుసారా, ఇప్పుడు గంజాయిని అలవాటు చేసుకున్నారు. నార్కోటిక్ డ్రగ్‌గా ఉన్న గంజాయిని వాడకం వల్ల యువత,నుంచి పెద్ద వారి వరకు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. గంజాయి నుంచి ధూల్‌పేట వాసులను రక్షించడానికి ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఇ.శ్రీధర్, ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్‌రెడ్డిలు ప్రత్యేక దాడులు నిర్వహించాలని అదేశించారు. ఈ మేరకు రెండు నెలల నుంచి ఎక్సైజ్ శాఖ పోలీసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్, స్టేట్ టాస్క్‌ఫోర్స్, డిస్ట్రిక్ టాస్క్‌ఫోర్స్ బృందాలు ఇంటింటి సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 13న ఎక్సైజ్ శాఖ 8 బృందాలతో 120 మంది సిబ్బంది కలిసి ఇంటింటి సోదాలు నిర్వహించారు. గంజాయి పట్టుబడక పోయిన గంజాయి అమ్మకందార్లు, కొనుగోలుదారుల ప్రాంతాల్లోని కొందరిని గుర్తించి దాడులు నిర్వహించారు. కొందరు గంజాయి బాధితులను పట్టుకొని విచారించారు. మరో మూడు రోజుల పాటు ధూల్‌పేటలోని ఎక్సైజ్ పోలీస్ పరిధిలో గంజాయిని వినియోగిస్తున్న యువతకు, వారి తల్లిదండ్రులకు గంజాయి వల్ల కలిగే నష్టాలు, కొత్తగా వచ్చిన చట్టాల వల్ల కలిగే నష్టాలపై కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎక్సైజ్ పోలీసులు మూకుమ్మడి దాడులు నిర్వహిస్తు ఉండడంతో చాల మంది అమ్మకం దారులు, రవాణ నిందితులు, వినియోగదారుల్లో గుబులు చోటు చేసుకుంది. ఈ దాడుల్లో ఎక్సైజ్ జాయింట్ కమిషనర్లు ఖురేషి,శాస్త్రీతోపాటు అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్, ఏఈఎస్‌లు శ్రీనివాసరావు, సౌజన్య, ధూల్‌పేట్ సీఐ ముధుబాబుతోపాటు 120పైగా సిబ్బంది 37 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. హైదరాబాద్ ఎక్సైజ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ హెడ్ అంజీరెడ్డి అధ్వర్యంలో ఐదు టీమ్‌లతో 50 మందిపైగా ఎస్టీఎఫ్, డీటీఎఫ్, ఎన్‌ఫోర్స్ యంత్రాంగం కలిసి మళ్లీ దాడులు నిర్వహించారు. బుధవారం రాత్రి 11 గంటల వరకు దాడులు నిర్వహించి 2 కేజీల గంజాయిని పట్టుకొని ఇద్దరిని అరెస్టు చేశారు.ధూల్‌పేటలో గంజాయి అమ్మకాలు, రవాణ, వినియోగం అంతం అయ్యేవరకు నిరంతర దాడులు నిర్వహంచడానికి ఎక్సైజ్‌శాఖ ప్రణాళికలు తయారు చేశారు.కేంద్రం తీసుకవచ్చిన కొత్త చట్టాలు, తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్, గంజాయిని లేకుండా చేయాలనే లక్ష్యానికి ధూల్‌పేట్ ప్రజలు పూర్తిగా సహకరించాలి. గతం ఎలా ఉన్నా.. ప్రస్తుతం డ్రగ్స్, గంజాయి అమ్మకాలు, రవాణ, వినియోగాలపై ఎక్సైజ్‌శాఖ గట్టి నిఘా పెట్టింది. ధూల్‌పేట్‌లో గంజాయిని తుది ముట్టించే వరకు దాడులుజరుపుతుంటాం. ఈ విషయంలో ప్రజలు గంజాయి అమ్మకాలు, రవాణ, వినియోగంపై ఎక్సైజ్‌శాఖకు సహకరించాలి.గంజాయిని వినియోగించిన, అమ్మకాలు జరిపినా, రవాణ చేసిన సమయంలో ఎక్సైజ్ పోలీసులకు లభిస్తే కఠిన కేసులతో కటకటాల్లోకి వెళ్లాల్సి వస్తుంది. గంజాయి, ఇతర డ్రగ్స్ సమాచారాన్ని 18004252523 ట్రోల్ ఫ్రీ నెంబరుకు సమాచారాన్ని ఇవ్వండి

# మరో ప్లాన్ లో బీజేపీ నేతలు

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు ఆపరేషన్ ఆకర్ష్ అతి పెద్ద టాపిక్. కాంగ్రెస్ పార్టీ ఆకర్షిస్తోంది. బీఆర్ఎస్ నేతలు ఆకర్షితులవుతున్నారు. మొత్తం రాజకీయం ఈ రెండు పార్టీల మధ్యే సాగుతోంది. కానీ మరో కీలకమైన పార్టీగా ఉన్న భారతీయ జనతా పార్టీ ఈ ఆకర్ష్ రాజకీయాల్లోకి రావడం లేదు. మామూలుగా అయితే ఆపరేషన్ కమల్ ప్రారంభించి గ్రౌండ్ ను దున్నేయాల్సిన బీజేపీ సైలెంట్ గా ఉండిపోతోంది. పిలిచినా ఎవరూ రారని సైలెంట్ గా ఉంటున్నారా లేకపోతే కీలక నేతలకు కేంద్ర మంత్రి పదవులు రావడం. ఇతర నేతలకు రాష్ట్ర స్థాయిలో చేరికలకు ప్రయత్నించే బాధ్యతలు కూడా ఇవ్వకపోవడంతో ప్రయత్నించడం లేదా అన్నది సస్పెన్స్ గా మారింది. అయితే తెలంగాణ రాజకీయ పరిణామాల పట్ల పూర్తి స్పష్టతతో ఉన్న బీజేపీ కేంద్ర పార్టీ పెద్దలు.. ఎలాంటి దూకుడు అవసరం లేదని చెప్పినట్లుగా తెలుస్తోంది. పార్టీలో చేరికలపై పెద్దగా దృష్టి పెట్టాల్సిన అవసరం లేదని సంకేతాలు ఇచ్చిందంటున్నారు. ఎందుకని ?భారత రాష్ట్ర సమితిలో ఇప్పుడు ఎవరు ఎప్పుడు పార్టీ వీడిపోతారోనన్న టెన్షన్ ఉంది. అలాగే కాంగ్రెస్ పార్టీలో ఎవరు ఎప్పుడు వచ్చి చేరిపోతానన్న టెన్షన్ ఉంది. అక్కడ వెళ్లిపోతారని బాధ అయితే ఇక్కడ చేరుతారన్న బాధ కూడా ఉంది. కేసీఆర్ ఫామ్ హౌస్ లో మీటింగ్ పెట్టి పార్టీ నేతలకు భరోసా ఇస్తున్నారు. భవిష్యత్ మనదేనని చెబుతున్నారు. కానీ ఆ సమావేశాలకు వెళ్లిన వారు కూడా పార్టీ మారిపోవడానికి దారులు వెదుక్కుంటున్నారు. ఎమ్మెల్సీలు కూడా అదే చేస్తున్నారు. అయితే ఇక్కడ ట్విస్టేమిటంటే ఒక్కరంటే ఒక్క ఎమ్మెల్యే రానీ ఎమ్మెల్సీ కానీ బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్న బీజేపీ వైపు చూడటం లేదు. అంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారు. కాంగ్రెస్ కు తెలంగాణలో పవర్ ఉండవచ్చు కానీ.. బీజేపీకి కేంద్రంలో పవర్ ఉంది. అయినా బీజేపీ వైపు చూడటం లేదు. ఎమ్మెల్యేలను చేర్చుకునేందుకు బీజేపీ కూడా ఆసక్తి చూపిస్తుంది. అందులో సందేహం ఉండదు. ఎమ్మెల్యేల చేరిక అంటే పార్టీకి బలమే. ఎమ్మెల్యేతో పాటు క్యాడర్ కూడా వస్తుంది. బీజేపీకి ఇప్పుడు ద్వితీయ శ్రేణి నేతల బలం అవసరం. కానీ అవకాశం దొరికినా ... మొత్తం ఎమ్మెల్యేలను కాంగ్రెస్ కు వదిలేస్తోంది కానీ.. తమ పార్టీలో చేర్చునేందుకు మాత్రం ప్రయత్నించడం లేదు. పార్టీలో చేరుతామని వస్తే బీజేపీ ఎవరినైనా చేర్చుకుంటుందేమో కానీ.. కాంగ్రెస్ తరహాలో ప్రయత్నాలు మాత్రం చేయడం లేదు. చేరుతామని వచ్చే వారి విషయంలో మాత్రం ముందుకెళ్లాలని అనుకుంటున్నారు. కానీ రాజీనామాలు చేయాలని షరతు పెడతామని బండి సంజయ్ ప్రకటించారు మరో వైపు తెలంగాణ బీజేపీలో ఓ కీలక నేత కాంగ్రెస్ లోకి పోయేవారిని ఆపేందు . బీజేపీలోకి రావాలని లేకపోతే బీఆర్ఎస్ లోనే ఉండాలని హెచ్చరికలు చేసినట్లుగా ప్రచారం జరుగుతోంది. కానీ ఎమ్మెల్యేలు మాత్రం భయపడటం లేదు. బీజేపీ ఆపరేషన్ ఆకర్ష్ ప్రయోగిస్తే ఒకరిద్దరు ఎమ్మెల్యేలతో సరి పెట్టుకోరు భారీ స్థాయిలో చేయాలనుకుంటారు. అయితే తెలంగాణలో గతంలో చేసిన ప్రయత్నాలు పూర్తి స్థాయిలో బెడిసికొట్టడంతో ఈ సారి పెద్దగా ఆసక్తి చూపించడం లేదని తెలుస్తోంది. ఎదురు దెబ్బలు తినడం కన్నా.. జరుగుతున్న రాజకీయాన్ని చూసి సరైన సమయంలో ఎంటర్ అవ్వాలని అనుకుంటూ ఉండవచ్చు. అందుకే కేంద్ర పెద్దలు కూడా పెద్దగా ప్రయత్నించవద్దని సంకేతాలు ఇచ్చినట్లుగా తెలుస్తోంది. బీజేపీ సైలెంట్ గా ఉండటానికి మరో కారణం కూడా ఉందని అ?కోవచ్చు. ఎంత మంది బీఆర్ఎస్ లో చేరినా అది బీజేపీకే లాభం. ఎందుకంటే బీఆర్ఎస్ ఎంత బలహీనం అయితే... బీజేపీకి అంత లాభం అని రాజకీయం తెలిసిన వారికి ఎవరికైనా అర్థం అవుతుంది. ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో ఈ విషయం నిరూపించింది. బీజేపీ బలహీన పడిన ప్రతి చోటా ఆ పార్టీ డిపాజిట్లు కోల్పోయిన ప్రతీ చోటా బీజేపీ గెలిచింది. అందుకే బీఆర్ఎస్ ను ఫినిష్ చేసే బాధ్యత రేవంత్ రెడ్డి తీసుకుంటే మాకు అంత కంటే ఎక్కువ ఏమి కావాలన్న అభిప్రాయంలో ఉన్నట్లుగా కనిపిస్తోంది. దరిదాపుల్లో ఎన్నికలు లేవు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించినా బీజేపీ చేయగలిగింది చేస్తుంది. అందులో ఎలాంటి ఫలితాలు వచ్చినా అవి వచ్చే అసెంబ్లీ ఎన్నికలపై ఎలాంటి ప్రభావం చూపవని ఇప్పటికే రికార్డులు చెబుతున్నాయి.

అందుకే కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ ను ఫినిష్ చేసే బాధ్యత తీసుకుంటే.. పరోక్షంగా ఏమైనా సాయం చేసేందుకైనా రెడీగా ఉంటుంది కానీ అడ్డుకునే అవకాశాలు మాత్రం ఉండవని అనుకోవచ్చు. బీజేపీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేరకపోవడానికి బీఆర్ఎస్ వైపు నుంచి పెద్దగా ఆసక్తి చూపించకపోవడానికి మరో కారణం కూడా ఉందని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. అదే కేసీఆర్ కొన్నాళ్ల తర్వాతైనా బీజేపీతో కలుస్తారన్న నమ్మకం. కేసీఆర్ ఇప్పటికే ప్లాన్ బీ రెడీ చేసుకున్నారని అది బీజేపీ పంచన చేరడమేనని జోరుగా ప్రచారం జరుగుతోంది. అదే నిజం అయ్యే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ఇప్పుడు బీజేపీలో చేరినా ప్రాబ్లమేనని ఎమ్మెల్యేలు భావిస్తూ ఉండవచ్చు. అదే కారణంగా ఇప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్ని చేర్చుకుని ప్రయోజనం ఏమిటని వారు కూడా అనుకుంటూ ఉండవచ్చు. మొత్తంగా బీజేపీ బిందాస్ రాజకీయం చేస్తుందని అనుకోవచ్చు. తెలంగాణలో ప్రస్తుతం ఏ సమస్యలూ లేని పార్టీ బీజేపీనే. కాంగ్రెస్ , బీఆర్ఎస్ యుద్ధంలో ఎవరు బలహీనపడిపోతే.. వారి బలం తమకే దక్కుతుందని బీజేపీకి అర్థమైపోయింది.

# జంక్షన్ లో కేసీఆర్...

హైదరాబాద్: టైం ఎప్పుడూ ఒకేలా ఉండదు కదా.. ఒకప్పుడు ప్రజాప్రతినిధులకైనా, ప్రజలకైనా కేసీఆర్ దర్శన భాగ్యమే మహా ప్రసాదం అన్నట్లుగా ఉండేది. అపాయింట్ మెంట్ కోసమే గంటల తరబడి వెయిటింగ్. ఒకవేళ ఇచ్చినా నాటి ప్రగతి భవన్ గేటు లోపలికి రావాలని ఎప్పుడు పిలుపు వస్తుందో తెలియదు. .టైం బాగున్నప్పుడు ఏం చేసినా చెల్లుతుంది. మరి అదే బ్యాడ్ టైం వస్తే మాత్రం ఇప్పుడు కేసీఆర్ మాదిరే పరిస్థితి ఉంటుంది. మామూలు బ్యాడ్ టైం కాదిది. కేసీఆర్ చౌరస్తాలో ఎందుకు ఉన్నారు.. ఆరామ్ సే ఫాంహౌజ్ లో ఉన్నారు కదా అనుకోవచ్చు. ఉన్నది ఫాంహౌజ్ లోనే అయినా గులాబీ బాస్ బ్రెయిన్ లో చాలా ఆలోచనలు తిరుగుతున్నాయి. ఎందుకంటే జీవితంలో ఏదైతే కఠిన నిర్ణయాలు తీసుకునే పరిస్థితి రావొద్దో.. సరిగ్గా ఇప్పుడు అదే సిచ్యువేషన్ వచ్చేసింది. తిరుగు లేదు, ఎదురు లేదు అనుకున్న సీన్ నుంచి ఏది ముట్టుకున్నా షాక్ తగిలే పరిస్థితే కనిపిస్తోంది. కానీ ఏదో ఒక నిర్ణయమైతే తీసుకోవాలి. అదేంటంటే.. కూతురు కవితవైపు నిలబడడమా? లేదంటే కొడుకు రాజకీయ భవిష్యత్ కు నష్టం లేకుండా చూసుకోవడమా.. ఈ రెండు ఆప్షన్లలో ఒకటైతే కచ్చితంగా తేల్చుకోవాలి. కానీ అదే తేలడం లేదు. అందుకే కేసీఆర్ ఇప్పుడు చౌరస్తాలో ఉన్నారు.ఏం చేస్తే కేసీఆర్ కు రిలీఫ్ దొరుకుతుంది.. ఎటువైపు నిలిస్తే పరిస్థితి కుదుటపడుతుంది.. ఈ లెక్కలను ఒక్కొక్కటిగా డీకోడ్ చేద్దాం. ఢిల్లీ లిక్కర్ కేసులో కేసీఆర్ కూతురు కవిత అరెస్టై తిహార్ జైలులోనే ఉన్నారు. ఈడీ కేసు కాబట్టి బెయిల్ ఎప్పుడు వస్తుందో చెప్పలేని సిచ్యువేషన్. ఇంకోటి సీబీఐ కేసు కూడా ఎలాగో ఉండనే ఉంది. ఈ కేసులో నిందితులందరిపైనా ఈడీ, సీబీఐ రెండు కేసులు ఉన్నాయి. ఒకదాంట్లో బెయిల్ వచ్చినా ఇంకోదాంట్లో జైలులో ఉండాల్సిన సిచ్యువేషన్. అందుకే తాజాగా ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ కు ఈడీ కేసులో సుప్రీం కోర్టు కండీషన్లతో కూడిన బెయిల్ ఇచ్చినా సీబీఐ కేసులో మాత్రం జైలులోనే ఉండాల్సిన పరిస్థితి. కవిత విషయంలోనూ భవిష్యత్ లో అదే జరుగుతుంది. సో ఈ కేసు తెగడం, ఒక కొలిక్కి రావడం, నిందితులకు బెయిల్ రావడం అంటే ఏళ్లకేళ్లు పట్టే వ్యవహారంగానే కనిపిస్తోంది. ఎందుకంటే ఢిల్లీ డిప్యూటీ మాజీ సీఎం మనీష్ సిసోడియా ఏడాదిన్నర నుంచి తిహార్ జైలుకే పరిమితం అయ్యారు. కేసీఆర్ కు గల్లీలో బలం లేదు, ఢిల్లీలో బలం లేకుండా పోయింది. మొన్నటి లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఒక్కటంటే ఒక్క సీటు కూడా దక్కలేదు. రాజ్యసభలో మాత్రం నలుగురు ఎంపీలు ఉన్నారు. ఇక్కడ మ్యాటర్ ఏంటంటే.. కవితను బయటకు తీసుకురావాలంటే ఢిల్లీ లెవెల్ లో బలమైన లాబీయింగ్ చేయాల్సిందే. ఏదో మమ అన్నట్లు ఉంటే కుదరని పని. అందుకే కేటీఆర్, హరీష్ రావు వారం రోజుల పాటు అక్కడే మకాం వేశారు. ఎవరెవర్ని కలిశారు..



ఏమేం చేశారన్నది అంతా రహస్యంగానే ఉంది. ఆ మీటింగ్స్ అవుట్ కమ్ ఏంటన్నది కూడా బయటకు రావాల్సి ఉంది. కేసీఆర్ దగ్గర ప్రస్తుతానికి కొన్ని అస్త్రాలే మిగిలి ఉన్నాయి. రాష్ట్రంలో ఓవైపు చూస్తే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వరుసగా కాంగ్రెస్ లో చేరుతున్నారు. రేపో మాపో బీఆర్ఎస్ఎల్పీ విలీనం జరిగిపోతుందన్న ప్రచారం జరుగుతోంది. ఇంకోవైపు చూస్తే బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీలను బీజేపీవైపు తరలించే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయన్న ప్రచారమైతే బలంగానే వినిపిస్తోంది.ఎమ్మెల్యేలు, ఎంపీల తరలింపు సరే.. ఇప్పుడు కేసీఆర్ ఏం చేయాలో తేల్చుకోలేకపోతున్నారట. ఎందుకంటే కూతురి విడుదల కోసం ప్రయత్నిస్తే పార్టీని పణంగా పెట్టాల్సిందే అంటున్నారు. అదే చేస్తే కొడుకు కేటీఆర్ రాజకీయ భవిష్యత్ లేకుండా పోతుంది. ఎందుకంటే పార్టీ నిర్మాణం జరిగి.. గత పదేళ్లు అధికారంలో ఉండి చక్రం తిప్పిన కెపాసిటీ కలిగి ఉండి, ఇప్పుడు ఏకంగా మొదటికే చేతులెత్తేయడం అంటే భవిష్యత్ ఏమీ ఉండదు. ఎందుకంటే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. బలం పుంజుకుంది. ఇంకోవైపు చూస్తే రాష్ట్రంలో బీఆర్ఎస్ స్పేస్ ను బీజేపీ ఆక్రమిస్తూ వస్తోంది. ఇక పూర్తిస్థాయిలో కేసీఆర్ చేతులెత్తేసినా.. కూతురి కోసం పార్టీని ప్రత్యక్షంగా, పరోక్షంగా విలీనానికి సిద్ధపడ్డా ఇక అంతా జరిగిపోతుంది. అందుకే ఈ కథ చాలా దూరం వెళ్తోంది.నిజానికి కేసీఆర్ ను అపర చాణక్యుడిగా ఇన్నాళ్లూ ఆ పార్టీ నేతలు చెప్పుకున్నారు. ఇప్పుడు ఆ అపర చాణక్యం అంతా బయటకు తీసుకురావాల్సిన సిచ్యువేషన్. నిజానికి కేసీఆర్ తెలంగాణ ఇక వచ్చేస్తుందనగా.. తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేస్తానని అన్నారు. కానీ అలా జరగలేదు. ఇప్పుడు ఢిల్లీ బీజేపీ పెద్దల దగ్గరికి రాయబారాలు నడుపుతున్నా కథ ఎక్కడికి వెళ్తుందో చెప్పలేని పరిస్థితి ఉంది. కేసీఆర్ కు ఇప్పుడు మొదటి ఆప్షన్ ఇప్పటికిప్పుడు జరగాల్సిన పని ఏంటంటే కవిత బయటకు రావడం. అందుకోసమే కేటీఆర్, హరీష్ రావును వారం రోజుల పాటు ఢిల్లీకి పంపారు. వారిద్దరూ ములాఖత్ అయ్యారు. ఆ మధ్య కవిత ఈ లిక్కర్ కేసులో అప్రూవర్ అవుతారన్న ప్రచారం కూడా జరిగింది. నిజానికి అప్రూవర్ అయిన వారికి వెంటనే బెయిల్ వచ్చింది. కానీ అలా చేస్తే మొదటికే మోసం అనుకుంటున్నారు. అందుకే ప్లాన్ బి అమలు చేస్తున్నట్లుగా ప్రచారమైతే జరుగుతోంది.కేటీఆర్, హరీష్ రావు వారం రోజులు ఢిల్లీలో ఉండి ఏం చేశారన్న విషయాలపై రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి. బీజేపీలో ఎవరిని కలిస్తే పని జరుగుతుందన్న విషయాలపై ముందుగానే ఓ అంచనాకు వచ్చి పార్టీ సంస్థాగత కార్యదర్శి బీఎల్ సంతోష్ ను, అలాగే బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాను కలిసినట్లుగా అయితే ప్రచారం జోరందుకుంది. వీరైతేనే మ్యాటర్ ను మోడీ, అమిత్ షా దగ్గర పోస్ట్ చేస్తారని బహుశా అనుకుని ఉండవచ్చుంటున్నారు. అయితే గత చరిత్ర చూస్తే.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ వచ్చిన ప్రధాని మోడీ.. కేసీఆర్ పై డైరెక్ట్ ఎటాక్ చేశారు. తన కుమారున్ని సీఎం చేస్తానని ప్రతిపాదన తన దగ్గర చేశారని మోడీ అప్పట్లోనే విరుచుకుపడ్డారు. ఇదేమైనా రాచరికమా అని ప్రశ్నించారు. కేసీఆర్ తో పొత్తు ప్రసక్తే లేదన్నారు.అయితే రాజకీయాల్లో ఏదైనా సాధ్యమే. కేసీఆర్ ఇప్పుడు తన కుమార్తె కోసం అసాధారణ ప్రతిపాదన ఏదైనా పెట్టి ఉంటే బీజేపీ నిర్ణయం తీసుకోవడం పెద్ద కష్టమేమీ కాదంటున్నారు. ఇంకోవైపు ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో అప్పట్లో బీఎల్ సంతోష్ ను ఇరికించే ప్రయత్నం చేసింది నాటి కేసీఆర్ సర్కార్. బీఎల్ ను నిందితుల జాబితాలో చేర్చి విచారించే ప్రయత్నం చేశారు. కానీ అది జరగలేదు. అక్కడికే ఆగిపోయింది. అలాంటి పరిస్థితి నుంచి ఇప్పుడు బీఎల్ నే ఆశ్రయించే పరిస్థితికి బీఆర్ఎస్ వచ్చిందా అన్న డౌట్లు వినిపిస్తున్నాయి.

## కుక్కల దాడులు

### ప్రభుత్వంపై హైకోర్టు ఆగ్రహం..

హైదరాబాద్: తెలంగాణచిన్నారులపై వీధికుక్కల దాడులను ప్రభుత్వం పట్టించు కోకపోవడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కుక్కల నుంచి పిల్లలను రక్షించేందుకు పరిష్కార మార్గాలు అన్వేషించాలని ఆదేశించింది.పరిష్కారాలతో రావాలంటూ విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.అటు జిహెచ్ఎంసి పరిధిలో 3.80 లక్షల వీధి కుక్కలు ఉన్నాయని హైకోర్టుకు ప్రభుత్వం తెలిపింది.వాటిని సంరక్షణ కేంద్రాలకు తరలించడరాధ్యంకాదని పేర్కొంది.

# కొమురవెల్లి హుండి లెక్కింపులో ఉంగరం మాయం

సిద్దిపేట: కొమురవెల్లి ఆలయ హుండీ లెక్కింపులో మాయమైన ఉంగరం ఘటన మలుపులు తిరుగుతోంది.ఏఈవో గంగ శ్రీనివాస్ పై ఆలయ ఈవో బాలాజీ అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఏఈవో పై ఈవో కొమురవెల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. ఆలయ హుండీ లెక్కింపు చేస్తుండగా హుండీలో భక్తులు వేసిన బంగారు చైన్, ఉంగరం కనిపించాయి. వాటిని టేబుల్ పై పెట్టి ఏఈవో కి సమాచారమిచ్చి లంచ్ కి వెళ్లానని ఈవో చెబుతున్నారు. తిరిగి వచ్చిచూసేసరికి టేబుల్ పైన కాకుండా చెత్తకుప్పలో చైన్ పడివుంది.ఉంగరం మాయమైంది. ఘటన సమయంలో సిసి కెమెరా పని చేయలేదు. మిగతా అన్ని సిసి కెమెరాలు పని చేసి ఉంగరం ఉన్న టేబుల్ వద్ద సీసీ కెమెరా పని చేయకపోవడంతో అనుమానాలు పెరుగుతున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# చెట్లు అందరికి వరంలాంటిది, వాటి సంరక్షణ మనందరి బాధ్యత



**– ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**

**వనమహోత్సవంలో చెట్లు నాటిన ఎమ్మెల్యే**

మెట్ పల్లి: వనమహోత్సవ కార్యక్రమం లో భాగంగా , చెట్లు అందరికి వరంలాంటిదని, వాటిని సంరక్షించే బాధ్యత మనందరిదని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమాన్ని మెట్ పల్లి మునిసిపల్ చైర్మన్ రణవేణి సుజాత సత్యనారాయణ ఆధ్వర్యంలో జరుపగా, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అతిథిగా పాల్గొని కుప్పింగ్ కుంట పార్క్ లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చెట్లు మనకు వరంలాంటివని, అవి మనకు ప్రాణం పోస్తుందని, కాలుష్యాన్ని నివారిస్తుందని తెలిపారు. వృక్షో రక్షతి రక్షితః చెట్లను మనం రక్షిస్తే, అవి మనల్ని రక్షిస్తుందని తెలిపారు. ఈ మధ్య చెట్లు నరకడం ఎక్కువైపోయిందని, వాటిని సంరక్షించే బాధ్యత మనందరిదని,ప్రభుత్వ అన్ని శాఖలను, రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ రణవేణి సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు, మునిసిపల్ సిబ్బంది, వార్డ్ కౌన్సిలర్లు, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లిలో కన్న కూతురిపై కీచక తండ్రి లైంగిక దాడి

**మేడిపల్లి పోలీసుల అదుపులో నిందితుడు**

**పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు**

మేడిపల్లి: కన్న కూతురిపై లైంగికదాడికి పాల్పడిన కీచకుడిని పోలీసులు అరెస్టు చేసిన సంఘటన రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మేడ్చల్ జిల్లా మేడిపల్లి పిఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం?.. మేడిపల్లిలోని సాయి నగర్ లో నివాసం ఉంటున్న ఓ వ్యక్తి తన కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. హస్టల్ లో ఉండి చదువుకుంటున్న తన మైనర్ కూతురును ఇంటికి తీసుకొచ్చి ఇంట్లో తల్లి లేని సమయంలో బాలికపై బలాత్కారం చేశాడు. అనంతరం జరిగిన విషయం పక్కింటి మహిళకు తెలియడంతో పోలీసులకు సమాచారం ఇచ్చింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు జరిపి నిందితుడిని అదుపులోకి తీసుకుని పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ రోజు మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి రిమాండ్ కు తరలిస్తామని పోలీసులు తెలిపారు.

# లారీ డ్రైవర్‌ను దుర్భాషలాడిన జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్ఐ పై బదిలీ వేటు

హైదరాబాద్: లారీ డ్రైవర్‌ను దుర్భాషలాడిన జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్ఐ యాదగిరిపై బదిలీ వేటు పడింది. ఎస్ఐ యాదగిరిపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఎస్ఐ యాదగిరిని జీడిమెట్ల నుంచి బదిలీ చేసినట్లు తెలిపారు. ప్రజలకు నిరంతరం సేవ చేయడానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.రాష్ట్రంలో పోలీసుల వ్యవహారశైలిపై డీజీపీని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (ఋఖీ) ఎక్స్ వేదికగా ప్రశ్నించిన విషయం తెలిసిందే. వినరాని భాషలో సాధారణ పౌరుడిని పోలీస్ సిబ్బంది దుర్భాషలాడటంపై కేటీఆర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు గండి మైసమ్మ ఆలయం సమీపంలో ట్రాఫిక్ పోలీసులు ఓ వాహనదారుడిపై చేయిచేసుకుని, దుర్భాషలాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందిస్తూ.. ఇది పోలీస్ శాఖకు, డీజీపీకి అంగీకారయోగ్యమైన భాషనా అని ప్రశ్నించారు. పోలీసులు, ప్రభుత్వ అధికారులకు ప్రజలే జీతాలు చెల్లిస్తున్నారని గుర్తుంచుకోవాలని సూచించారు.ఈమధ్యకాలంలో ప్రజలతో పోలీసులు ప్రవర్తిస్తున్న తీరు అనేకసార్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. పదుల సంఖ్యలో సోషల్ మీడియాలో వీడియోలు వస్తున్నా పోలీసులు స్పందించడం లేదని చెప్పారు. ప్రజలతో వ్యవహరించే విషయంలో పోలీస్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇక కేటీఆర్ ట్వీట్‌పై తెలంగాణ పోలీసులు స్పందించారు. ఎస్ఐ యాదగిరిపై బదిలీ వేటు వేసినట్లు, ఆయనపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

# గులాబీకి పతంగ్... దూరం...

హైదరాబాద్, మజ్లిస్ పార్టీ బీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చింది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లోనూ ఈ పార్టీల మధ్య స్నేహపూర్వక పోటీ మాత్రమే ఉంటూ వచ్చింది. మాజీ సీఎం కేసీఆర్, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీకి కూడా మంచి స్నేహం ఉన్నది. రాష్ట్రంలో అధికారంలో ఉన్నపార్టీతో సయోధ్య కుదుర్చుకునే పద్ధతిని మజ్లిస్ పార్టీ అవలంబించింది. ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు ఇదే మజ్లిస్ పార్టీ ఆ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చింది. ఆ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వానికి సపోర్ట్‌గా ఉంటూ వచ్చింది. మొన్నటి వరకూ బీఆర్ఎస్‌తో సఖ్యంగానే మెలిగింది. కాంగ్రెస్ పార్టీ స్నేహ హస్తం అందించినా మజ్లిస్ పార్టీ మాత్రం సస్పెన్స్‌లోనే పెట్టింది. కానీ, తాజాగా ఎంఐఎం పార్టీ చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ లేవనెత్తిన అంశాలు, బీఆర్ఎస్ పార్టీపై వేసిన ప్రశ్నలు చూస్తే.. ఈ రెండు పార్టీల మధ్య సఖ్యత చెడిందా? అనే అనుమానాలు రాకమానవు.కొన్ని రోజులుగా బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందనే వార్తలు వస్తున్నాయి. బిడ్డ కవితను జైలు నుంచి బయటికి తీసుకురావడానికి బీఆర్ఎస్ పార్టీ.. బీజేపీ పెద్దలతో డీల్ కుదుర్చుకున్నట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ డీల్ కోసం కేటీఆర్, హరీశ్ రావులు స్వయంగా ఢిల్లీకి వెళ్లారని, సూత్రప్రాయంగా అంగీకారం కుదిరిందని, ఈ ఒప్పందంలో భాగంగా త్వరలోనే బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీలు బీజేపీలోకి వెళ్లుతారనే ప్రచారం కూడా జరిగింది. పలు మీడియా సంస్థలు ప్రముఖంగా వార్తలనూ ప్రచురించాయి. ఈ వార్తలను పేర్కొంటూ అసదుద్దీన్ ఒవైసీ బీఆర్ఎస్ పై ప్రశ్నలు కురిపించారు.బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందనే వార్తలు కొన్ని ఇంగ్లీష్ పత్రికల్లో వచ్చాయని, వాటిపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం బీఆర్ఎస్ పార్టీకి ఉన్నదని అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. నిజంగానే బీఆర్ఎస్ పార్టీ.. బీజేపీలో విలీనం అవుతుందా? లేక బీజేపీతో కూటమి ఏర్పాటు చేసుకుంటుందా? అని సూటిగా ప్రశ్నించారు. ఈ ప్రశ్నలు మీడియాలో వస్తున్నాయని, కాబట్టి, వీటికి సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత బీఆర్ఎస్ పార్టీపై ఉన్నదన్నారు.రాష్ట్రంలోనే కాదు.. దేశ రాజకీయాల్లోనూ బీజేపీ, ఎంఐఎం ఉప్పు నిప్పు అన్నట్టుగా ఉంటున్నాయి. బీజేపీకి వ్యతిరేకంగా ఎంఐఎం బరిలో నిలబడుతున్నది. తరుచూ ఈ రెండు పార్టీల మధ్య మాటల యుద్ధం కూడా జరుగుతూ ఉంటుంది. ముఖ్యంగా మతపరమైన అంశాల్లో ఈ రెండు పార్టీలు తీవ్రంగా విభేదించుకుంటాయి. కాబట్టి, ఒక వేళ బీఆర్ఎస్ పార్టీ బీజేపీతో జతకడితే.. కారు పార్టీకి దూరం జరిగే అవసరత ఎంఐఎం పార్టీకి ఏర్పడుతుంది. ఈ తరుణంలోనే అసదుద్దీన్ ఒవైసీ ఈ కీలక ప్రశ్నలను లేవదీసినట్టు అర్థం అవుతున్నది. ఎంఐఎంతో సత్సంబంధాన్ని కొనసాగించుకోవాలనుకుంటే, మీడియాలో వస్తున్న విలీన వార్తలు అవాస్తవాలే అయితే బీఆర్ఎస్ ఇది వరకే ఎంఐఎం పార్టీకి స్పష్టత ఇచ్చి ఉండేది. కానీ, అసదుద్దీన్ ఒవైసీ ఏకంగా మీడియాలో ఈ అనుమానాలు లేవనెత్తడంతో ఈ రెండు పార్టీల మధ్య స్నేహపూర్వక అవగాహన ఎంతోకాలం కొనసాగేలా లేదని రాజకీయ పండితులు చెబుతున్నారు

# ముగ్గురు మిత్రులు కథ రిపీట్ అవుతుందా..?

## మెదక్ లో ఆసక్తికర రాజకీయం

మెదక్, గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ గూటికి చేరడంతో.. పటాన్‌చెరులో పొలిటికల్ సీన్ ఆసక్తికరంగా మారింది. నీలం మధు ? కాటా శ్రీనివాస్.. వీళ్లిద్దరూ ఒకే ఒరలో ఉన్న రెండు కత్తులు. అలాంటి కత్తుల మధ్య గూడెం చేరిక మరింత అగ్గిరాజేసినట్టయింది. ఈ త్రయం కలిసికట్టుగా ఉంటారా? కలహాల పేరుతో కాంగ్రెస్‌ను కకావికలం చేస్తారా? ముందు ముందు నియోజకవర్గంలో సాక్షాత్కరించబోయే సీనేంటి?అంతా అనుకున్నట్టుగానే జరిగింది. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి బీఆర్ఎస్‌కి బై చెప్పి? అధికార కాంగ్రెస్‌కి జై కొట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో హ్యాపీగా హస్తంపార్టీకి నేస్తమయ్యారు మహిపాల్‌రెడ్డి. గూడెం మహిపాల్‌రెడ్డి చేరికతో పటాన్‌చెరు పాలిటిక్స్ వెరీ ఇంట్రెస్టింగ్‌గా మారాయి. ఒకరంటే ఒకరికి పడని ముగ్గురు నేతలు ఒకేపార్టీలో ఉండటం చర్చనీయాంశంగా మారింది. నీలం మధు, కాటా శ్రీనివాస్, మహిపాల్ రెడ్డిల రిలేషన్ ఎలా ఉండబోతోంది..? ఒకప్పుడు తెగ కొట్టుకున్న ముగ్గురు? కలిసి ముందుకెళ్తారా అన్న చర్చ పొలిటికల్ సర్కిల్‌లో రచ్చ లేపుతోంది.

అసలు కాంగ్రెస్‌లో కొత్తగా చేరిన మహిపాల్‌రెడ్డి విషయం కాసేపు పక్కనపెడితే.. ఒకే పార్టీలో ఉన్న నీలం మధు, కాటా శ్రీనివాస్‌ల మధ్య రిలేషన్ అసలేం బాలేదు. అసెంబ్లీ ఎన్నికల టైమ్‌లో ఇద్దరి మధ్య టికెట్ ఫైట్ గట్టిగా నడిచింది. అప్పుడు బీఆర్ఎస్ నుంచి బరిలో ఉన్న మహిపాల్‌రెడ్డిని ఓడించేందుకు.. నాకు టికెట్ కావాలంటే నాకు టికెట్ కావాలంటూ ఇటు నీలం మధు ఇటు కాటా శ్రీనివాస్ ఇద్దరు రచ్చ రచ్చ చేశారు. ఒకరిపై మరొకరు తీవ్ర విమర్శలకు దిగారు. ఇక ఫైనల్‌గా కాంగ్రెస్ అధిష్టానం కాటా శ్రీనివాస్‌కు టికెట్ కేటాయించడంతో.. వెంటనే బీఎస్పీలోకి జంప్ అయ్యారు నీలం మధు. ఫలితంగా మహిపాల్‌రెడ్డిపై కాటా శ్రీనివాస్ స్వల్ప తేడాతో ఓడిపోయాడు. దీంతో నీలం మధుపై కాటా కక్ష పెంచుకున్నారు. నీలం మధు కావాలనే బీఎస్పీలోకి వెళ్లి ఓట్లు చీల్చి తన ఓటమికి కారణయ్యారంటూ బహిరంగంగానే భగ్గుమన్నారు కాటా శ్రీనివాస్.ఇక సీన్ కట్ చేస్తే? పార్లమెంట్ ఎన్నికల టైమ్‌కి బీఎస్పీ నుంచి మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరారు నీలం మధు. ఇక మళ్లీ కథ మొదటికొచ్చింది. మెదక్ ఎంపీ సీటు కోసం మళ్లీ ఇద్దరు పోటీ పడ్డారు. అయితే ఈసారి కాటాను కాదని పార్టీలోకి రీఎంట్రీ ఇచ్చిన నీలం మధుని ఓకే చేసింది అధిష్టానం. అయితే అసెంబ్లీ ఫలితాలు రిపీట్ కాకుండా.. ఓట్లు చీలిపోకుండా? అధిష్టానం ఇద్దరిని కలిపే ప్రయత్నం చేసింది. మంత్రి కొండా సురేఖ రంగంలోకి దిగారు. ఇద్దరిని కలిపేందుకు మీటింగ్ ఏర్పాటు చేశారు. ఎంపీ సీటు దక్కిన నీలం మధుకి సపోర్ట్ ఇవ్వాలని కాటాను కోరారు. అయితే మంత్రి ముందే కాటా శ్రీనివాస్ భార్య నీలం మధుపై చేయిచేసుకున్నంత పనిచేశారు. కావాలనే పార్టీ మారి ఓట్లు చీల్చారంటూ నిప్పులు చెరిగింది. ఇక ఆ ఇన్సిడెంట్‌తో ఇద్దరి మధ్య వైరం మరింత పెరిగిపోయింది. ఒకే పార్టీలో ఉన్నప్పటికీ? వేరువేరుగానే సాగుతోంది ఇద్దరి ప్రయాణం.ఇక గూడెం మహిపాల్‌రెడ్డి విషయానికొస్తే.. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యర్థులుగా ఉన్న కాటా శ్రీనివాస్, నీలం మధుపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. ఒకే పార్టీ నుంచి సీటు కోసం విడిపోయారంటూ ముమ్మరం ప్రచారం నిర్వహించారు. ఇద్దరిపైనా స్వల్ప మెజార్టీతో గెలిచి బీఆర్ఎస్ నుంచి విజయదుంధుబి మోగించారు మహిపాల్‌రెడ్డి. ఫైనల్ గా ప్రత్యర్థులు ఉన్న పార్టీలోకి జంప్ అయ్యారు మహిపాల్‌రెడ్డి. దీంతో ముగ్గురు మధ్య రిలేషన్ ఎలా ఉంటుంది?? అన్న చర్చ జోరుగా సాగుతోంది. కాటా, నీలం మధు రిలేషన్ పక్కన పెడితే? ఈ ఇద్దరితో మహిపాల్ రెడ్డి ఎలా ఉంటారన్నది ఇంట్రెస్టింగ్‌గా మారింది.మొత్తంగా కాంగ్రెస్‌లోకి మహిపాల్‌రెడ్డి చేరికతో పటాన్‌చెరు పాలిటిక్స్ ఆసక్తికరంగా మారాయి. మరి ఒకే గూటిలో ఉన్న ముగ్గురు మున్ముందు ఎలా ఉంటారో చూడాలి?.!

# కర్ణాటక యూ టర్న్...

## ప్రైవేట్ జాబ్ కోటా బిల్లు నిలిపివేత

బెంగళూరు, కర్ణాటకలోని ప్రైవేట్ కంపెనీలు స్థానిక కన్నడిగులకు రిజర్వేషన్ కల్పించేందుకు రాష్ట్ర కేబెనిట్ ఆమెదించిన బిల్లును గురువారం అసెంబ్లీలో తీర్మానానికి పెట్టే ముందు.. ఆ బిల్లు పట్ల కంపెనీల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకడుగు వేసింది. ప్రైవేట్ జాబ్ కోటా బిల్లును తాత్కాలికంగా నిలిపివేస్తున్నామని.. దీనిపై పూర్తిగా మరోసారి అధ్యయనం చేశాక.. ముందకెళ్తామని ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ ప్రకటించారు.

గత సోమవారం రాష్ట్ర కేబినెట్ స్థానికులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలనే అంశంపై నిర్ణయం తీసుకుంది. స్థానికులకు ప్రైవేట్ కంపెనీల ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించేందుకు 'ది కర్ణాటక స్టేట్ ఎంప్లాయ్ మెంట్ ఆఫ్ లోకల్ కేండిడేట్స్ ఇన్ ది ఇండస్ట్రీస్, ఫ్యాక్టరీస్ అండ్ అదర్ ఎస్టాబ్లిష్మెంట్స్ బిల్ 2024 రూపొందించారు. ఈ బిల్లును కర్ణాటక కేబినెట్ ఆమోదించి.. గురువారం జరుగనున్న అసెంబ్లీ సమావేశంలో తీర్మానం చేయాలని సిద్ధరామయ్య ప్రభుత్వం భావించింది.ఈ బిల్లు చట్ట రూపం దాల్చితే.. . స్థానికులు అంటే కన్నడ భాష మాట్లాడే కన్నడిగులకు ప్రైవేటు కంపెనీల్లో 70 శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పించడం తప్పనిసరిగా మారుతుంది.కర్ణాటక ఉద్యోగ రిజర్వేషన్ బిల్లు 2024 ప్రకారం.. రాష్ట్రంలో ఓ వ్యక్తి 15 ఏళ్లకు పైగా నివసిస్తూ ఉండాలి. ఆ వ్యక్తి కన్నడ భాష అనర్గళంగా మాట్లాడం, వ్రాయడం తెలిసి ఉండాలి. పదో తరగతిలో అతను కన్నడ భాష చదివి ఉండాలి. లేదా ప్రభుత్వం పెట్టే కన్నడ భాష పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలి.ఈ ఉద్యోగ రిజర్వేషన్ బిల్లు నియమాల ప్రకారం.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 16ను అనుసరించి ప్రైవేటు సంస్థల్లో 50 శాతం మేనేజ్ మెంట్ జాబ్స్, 70 శాతం ఇతర ఉద్యోగాల్లో కన్నడిగులకు రిజర్వేషన్ కల్పించాలి. కేటగిరి -సి, కేటగిరి ? డి లో వంద శాతం కన్నడిగులకే ఉద్యోగాలు కల్పించాలి. ఈ చట్టాన్ని ప్రైవేటు కంపెనీలు మూడు సంవత్సరాల లోపు అమలు పరచాలి. ఉద్యోగాల కోసం అర్హులైన కన్నడిగులు లభించకపోతే.. స్థానికులకు శిక్షణ ఇవ్వాలి. లేకుంటే కనీసం 25 శాతం కన్నడిగు మేనేజ్ మెంట్ పదవుల్లో, 50 శాతం ఇతర ఉద్యోగాల్లో సంస్థలో పనిచేస్తూ ఉండాలి.

ఈ నియమాలను ఉల్లంఘిస్తే.. కంపెనీలకు లేబర్ డిపార్ట్ మెంట్ రూ.10000 నుంచి రూ.25000 వరకు ఫైన్ విధించి.. తదుపరి గడువు ఇస్తుంది. ఒకవేళ ఆ తరువాత కూడా ప్రైవేట్ కంపెనీలు నియమాలు పాఠించకపోతే రోజుకు రూ.100 రూపాయలు ఫైన్ కట్టాలి.కానీ ఈ బిల్లుకు వ్యతిరేకంగా కర్ణాటకలో ప్రైవేట్ కంపెనీలు తీవ్రంగా స్పందించాయి. ముఖ్యంగా సాఫ్ట్ వేర్ కంపెనీల సంఘం నాస్కామ్ ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఒక ప్రకటన చేసింది. "కర్ణాటక ప్రభుత్వం స్థానికులకు ప్రైవేట్ కంపెనీల్లో రిజర్వేషన్న కల్పించడానికి తీసుకురానున్న చట్టం అమలైతే తీవ్ర పరిణామాలుంటాయి. అందుకే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ బిల్లులోని అంశాల వల్ల రాష్ట్ర అభివృద్ధి ప్రమాదంలో పడే అవకాశం ఉంది, కంపెనీలు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లేందుకు ప్రయత్నిస్తాయి.. పైగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని చూస్తున్న అంతర్జాతీయ కంపెనీలు కూడా వెనుకడగు వేసే ప్రమాదముంది." అని నాస్కామ్ అధికారంగా ప్రకటనలో పేర్కొంది.ఈ ప్రకటన తరువాత ఉపముఖ్యమంత్రి కంపెనిలకు అన్యాయం జరగదని హామీ ఇచ్చారు. కానీ కంపెనీలు సంతృప్తి చెందకపోవడంతో ఆయన ప్రైవేట్ జాబ్ కోటా బిల్లును తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు.

# మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్లలో ఆ రైళ్లు ఇక ఆగవు!

హైదరాబాద్: నారాయణాద్రి, విశాఖ, చెన్నై ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఎల్లుండి నుంచి మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల రైల్వే స్టేషన్లలో ఆగకుండానే వెళ్లిపోనున్నాయి. ఈ మూడు స్టాప్‌లను ఎత్తివేస్తూ రైల్వే అధికారులు నిర్ణయం తీసుకున్నారు. కరోనా విజృంభణకు ముందు ఈ మూడు స్టేషన్లలో రైళ్లు ఆగేవి. అయితే కరోనా నేపథ్యంలో రైల్వే శాఖ ఈ స్టాపులను ఎత్తివేసింది. దాంతో ఉమ్మడి నల్గొండ, గుంటూరు జిల్లాల ప్రయాణికులు ఆందోళనకు దిగారు.పుల ఎత్తివేతతో ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అప్పటి ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి రైల్వే బోర్డు అధికారులను కలిసి విన్నవించడంతో ఏడాది క్రితం మళ్లీ ఆయా రైళ్లకు స్టాపులు ఏర్పాటు చేశారు. ఏడాది పాటు మాత్రమే అక్కడ రైళ్లను ఆపాలని అధికారులు ఆదేశాలు ఇచ్చారు. ఈ గడువు జులై 19తో ముగియనుంది.

ఈ నేపథ్యంలో ఆ రోజు నుంచి ఈ మూడు రైళ్లు అక్కడ ఆగకుండానే వెళ్లనున్నాయి. విశాఖ ఎక్స్ ప్రెస్‌కు నల్గొండ స్టాప్‌ను కూడా ఎత్తివేశారు.

# కండువా మారిందోచ్...

మెదక్, బీఆర్ఎస్‌లో ప్రక్షాళన మొదలైందా? నేతలంతా పార్టీ విడిచి పోవడంతో గులాబీ నేత కేసీఆర్ ఆలోచనలో పడ్డారా? పార్టీ డౌన్‌ఫాల్‌కు కారణాలు వెతుకుతున్నారా? పార్టీకి మునుపటి ఫామ్ రావాలంటే పార్టీ పేరు నుంచి మార్పులు చేస్తున్నారా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నా యి. తాజాగా రీసెంట్‌గా పటాన్‌చెరులో మీటింగ్‌లో మాజీమంత్రి హరీష్‌రావు టీఆర్ఎస్ కండువాతో దర్శనమిచ్చారు. దీంతో బీఆర్ఎస్ పేరు కాస్త టీఆర్ఎస్‌గా మారిపోయిందనే ప్రచారం జోరుగా సాగుతోంది.బీఆర్ఎస్‌లో ప్రక్షాళన మొదలైంది. పార్టీకి పూర్వవైభవం సాధించేందుకు కేసీఆర్ తీవ్ర ప్రయత్నాలు చేస్తు న్నారు. తొలుత పార్టీ పేరు నుంచే మార్పుకు శ్రీకారం చుట్టునట్టు కనిపిస్తోంది. టీఆర్ఎస్ అంటే తెలంగాణ రాష్ట్ర సమితి. పార్టీ ప్రారంభం నుంచి ఇదే పేరుతో కంటిన్యూ అయ్యింది. రెండుసార్లు ఇదే పేరుతో అధికారంలోకి వచ్చింది ఆ పార్టీ.జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలని భావించి టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా పేరు మార్చారు కేసీఆర్. పేరు మార్చిన మూడేళ్లకే రాష్ట్ర రాజకీయాలకు దూరమయ్యారు. చివరకు పార్టీ చతికిలపడిపోయింది. నేతలు వలసబాట పట్టారు. కవిత జైలు పాలుకాగా, కేసీఆర్‌ను వివిధ కమిషన్లు వెంటాడుతున్నాయి. బీఆర్ఎస్ తన అస్తిత్వం నిలబెట్టుకునేందుకు ఇప్పుడు పోరాడుతోంది.తెలంగాణ పేరుతో పుట్టిన పార్టీ.. తెలంగాణ అనే పేరు తొలగించగానే దాని కథ ముగిసింది. బీఆర్ఎస్ అంటే తెలంగాణతో బంధం తెగిపోయిందనే భావన నేపథ్యంలో మళ్లీ సెంటిమెంట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ క్రమంలో మార్పులు చేపట్టినట్టు తెలుస్తోంది. తాజాగా పటాన్‌చెరు పార్టీ కార్యకర్తల మీటింగ్‌లో మాజీమంత్రి హరీష్‌రావు టీఆర్ఎస్ కండువాతో దర్శన మిచ్చారు.ఆ పార్టీలో ఇది ఆసక్తికరంగా మారింది. పార్టీ పేరు మార్చాలనే హైకమాండ్ సూచన మేరకు ఆయన టీఆర్ఎస్ కండువా ధరించారా? బీఆర్ఎస్ కండువాలు లేకపోవడంతో దాన్ని వేసుకున్నారా? అన్న ప్రశ్నలు రైజ్ అవుతున్నాయి. టీఆర్ఎస్ కండువాతో హరీష్‌రావు కనిపించడం పెద్ద చర్చకు దారితీసింది. అయినా పేరు మార్చితే ఏముంటుందని, నేతల మనసు మారాలని అంటున్నవాళ్లూ ఆ పార్టీలో లేక పోలేదు.

# మరో చిన్నారి ప్రాణం తీసిన కుక్కలు

హైదరాబాద్, హైదరాబాద్‌లో కుక్కల దాడులు నిత్యకృత్యమైపోయాయి. రోజూ ఏదో ప్రాంతంలో కుక్కల దాడులు చూస్తూనే ఉన్నాం. తాజాగా మరో చిన్నారి ప్రాణం తీశాయి కుక్కలు. పాలకులు మారినా, కొత్త అధికారులు పగ్గాలు చెపడుతున్నా పరిస్థితిలో ఎలాంటి మార్పు ఉండటం లేదు. హైదరాబాద్‌లోని జవహర్‌నగర్‌లో ఇంటిబయట ఆడుకుంటున్న బాలుడిపై కుక్కలు మూకుమ్మడిగా దాడి చేశాయి. మంగళవారం రాత్రి విహాన్ అనే బాలుడు ఇంటి బయట ఆడుకున్న టైంలో కుక్కలు దాడి చేశాయి. విచక్షణరహితంగా పట్టి పీకేశాయి. స్థానికులు స్పందించి కుక్కలను తరిమేశారు. ఆ బాలుడిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విహాన్ పరిస్థితి విషమించింది. వైద్యులు ఎంతగా ప్రయత్నించినా పిల్లాడిని బతికించలేకపోయారు. ఈ ఉదయాన్ని ఆ బాలుడు చికిత్స తీసుకుంటూ కన్నుమూశాడు. ఎంతో ప్రేమగా పెంచుకున్న విహాన్ మృతితో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో కూరుకుపోయింది. విహాన్ లేడన్న తెలుసుకున్న ఆ తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. వారిని ఆపడం ఎవరి వల్లా కావడం లేదు. ఆ సీన్ చూసిన వారందరూ కంటతడి పెట్టుకున్నారు. వీది కుక్కల దాడిలో బాలుడు మృతి చెందిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. విహాన్ మృతి తనను ఎంతో కలచి వేసిందన్నారు రేవంత్. బవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇదే కాదు ఈ మధ్య కాలంలో ఇలాంటివి తరచూ జరుగుతున్నాయని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని తేల్చి చెప్పారు. వీధి కుక్కలు గురించి సమాచారం ఇచ్చేందుకు కాల్ సెంటర్ లేదా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. వీటితోపాటు దాడులు జరగకుండా చేపట్టాల్సిన చర్యలపై బ్లూక్రాస్ వంటి సంస్థలు, పశు వైద్య నిపుణులోత మాట్లాడాలని సూచించారు రేవంత్. ఇలాంటి టైంలో వేర్వేరు రాష్ట్రాలు ఎలాంటిజాగ్రత్తలు తీసుకుంటాన్నాయి అక్కడ ఎలాంటి విధానాలు అవలభిస్తున్నారో కూడా తెలుసుకొని వాటిలో మంచి విధానాలు అవలంభించాలన్నారు. కుక్క కాటుకు గురై ఆసుపత్రికి వచ్చే వాళ్లు నిరాశతో వెళ్లే పరిస్థితి ఉండకూడదని తేల్చి చెప్పారు రేవంత్. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వాసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో కుక్కకాటు చికిత్స మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జగిత్యాలలో కూడా ఇలాంటి దుర్ఘటన జరిగింది. బీర్పూర్ మండలం మంగెలలో ఇంటి బయట ఆడుకుంటున్న దేవేందర్ అనే ఏడేళ్ల బాలుడిపై కుక్క దాడి చేసింది. తీవ్రంగా గాయపరిచింది. వెంటనే కుటుంబసభ్యులు దేవందర్‌ను జిల్లా ఆసుపత్రికి తరలించారు. కుక్కల దాడిలో బాలుడి చెవి తెగిపోయింది. ఓ చిన్నారిని చూసి కుక్క పరుగెత్తుకొని వచ్చింది. అయితే ఆ చిన్నారి వేరే వైపునకు పరుగెత్తింది. ఇంతలో ఓ బండిపై ఉన్న దేవందర్ కిందికి దిగి వెళ్లి పోసాగాడు. అంతే అక్కడే ఉన్న కుక్క దేవందర్‌పై అటాక్ చేసింది. దేవందర్‌ను కుక్క అటాక్ చేస్తున్న టైంలో ఇంట్లో నుంచి ఓ వృద్దురాలు పరుగెత్తుకొని వచ్చి కుక్కను తరిమేసింది. మరోవైపు నుంచి స్థానికులు కూడా వచ్చి కుక్కను పరుగెత్తించారు. గాయపడిన బాలుడిని ఆసుపత్రికి తరలించారు.

# మార్చి, జూన్ లలో సీబీఎస్‌ఈ పరీక్షలు..?

న్యూఢిల్లీ, విద్యార్థులపై చదువుల ఒత్తిడిని తగ్గించేందుకు కేంద్ర విద్యాశాఖ నూతన విద్యా విధానాన్ని అమలు చేస్తుంది. ఈ నేపథ్యంలో సీబీఎస్‌ఈ పది, 12వ తరగతి బోర్డు పరీక్షలను ఏడాదికి రెండుసార్లు నిర్వహించేందుకు కేంద్ర విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. 2025-26 విద్యా సంవత్సరం నుంచే ఈ విధానాన్ని అమలుచేసేందుకు సమాయాత్తమవుతోంది. ఏడాదికి రెండుసార్లు పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులు మరిన్ని అవకాశాలు అందిపుచ్చుకునేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం 12వ తరగతి పరీక్షలను మార్చిలో ఒకసారి, జూన్‌లో రెండోసారి నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. మే నెలలో ఫలితాలను విడుదల చేశాక.. విద్యార్థులు తమ స్కోర్‌ను మెరుగుపరచుకోడానికి ఏదైనా ఒక సబ్జెక్ట్‌లో 'సప్లిమెంటరీ' పరీక్షకు హాజరు అయ్యేందుకు అవకాశం ఇస్తున్నారు. మేలో ఫలితాలు వెలువడిన తర్వాత ఈ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారు.కొత్త పరీక్షల విధివిధానాలను సిద్ధం చేయాలని విద్యా మంత్రిత్వ శాఖ బోర్డును కోరింది. దీనిలో భాగంగా ఏడాదిలో రెండుసార్లు బోర్డు పరీక్షలను నిర్వహించే అంశంపై పాఠశాలల ప్రిన్సిపాళ్లతో ఇటీవల సీబీఎస్‌ఈ విస్తృత సంప్రదింపులు జరిపింది. ఎప్పటిలాగే ఫిబ్రవరి-మార్చిలో 12వ తరగతి విద్యార్థులకు బోర్డు పరీక్ష నిర్వహించాలని, ఆ తర్వాత జూన్‌లో మరోసారి అవకాశం ఇవ్వాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు సమాచారం. ఈ సిఫార్సులనే కేంద్ర విద్యాశాఖ దృష్టికి బోర్డు తీసుకెళ్లింది. కొత్త విధానం అమల్లోకి వస్తే.. మార్చిలో పరీక్షలు రాసిన విద్యార్థులు జూన్‌లో మరోసారి అన్ని పరీక్షలు రాసేందుకు వీలుంటుంది. ఇది పూర్తిగా విద్యార్థుల ఐచ్ఛికమే కానీ తప్పనిసరేం కాదట.ఈ ఏడాది ఫిబ్రవరిలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నూతన విద్యా విధానంపై మాట్లాడుతూ..

విద్యార్థులకు 2025-26 అకడమిక్ సెషన్ నుంచి 10వ తరగతి, 12వ తరగతి బోర్డు పరీక్షలకు రెండుసార్లు హాజరు అయ్యేందుకు అవకాశం ఉంటుంది. ఇది నూతన జాతీయ విద్యా విధానం, 2020 అమలులో భాగంగా అమలులోకి వస్తుంది. 21వ శతాబ్దపు లక్ష్యాలకు అనుగుణంగా దేశంలో విద్యా వ్యవస్థను పునరుద్ధరించడం లక్ష్యంగా ఈ విధానం అమలు చేస్తున్నట్లు పేర్కొంది. కొత్త విధానం విద్యార్థుల సృజనాత్మక సామర్థ్యాన్ని చేరుకోవడానికి నిర్మాణాత్మకంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సంవత్సరానికి రెండుసార్లు పరీక్షలను నిర్వహించాలనే నిర్ణయాన్ని మంత్రిత్వ శాఖ 2023లో 'న్యూ కరికులం ఫ్రేమ్‌వర్క్ (ఔఅఈ)' పేరుతో ప్రకటించింది. దీని ద్వారా విద్యార్థులు స్కోర్ చేసిన ఉత్తమ మార్కును నిలుపుకోవడానికి అనుమతిస్తుంది. రెండోసారి పరీక్షలు రాసేవారు అన్ని పరీక్షలు కాకుండా తమకు మార్కులు తక్కువ వచ్చిన ఒకటో రెండో పరీక్షలు రాసుకునేందుకు కూడా అవకాశం ఉంటుందట. దీనిపై త్వరలో కేంద్రం నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది.

# రుణమాఫీతో హరీష్‌రాజీనామా తప్పదా..?

మెదక్, తెలంగాణలో రాజకీయ పరిణామాలు వేగవంతంగా సాగుతున్నాయి. వరుస వలసలతో బీఆర్ఎస్ నేతలు కుదేలవుతున్నారు. మరో పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరితే తమకు ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా పోతుందని ఆందోళన మొదలయింది. మరో పక్క అగ్ర నేతల చుట్టూ కేసులు ఆ పార్టీని మరింతగా కుంగదీస్తున్నాయి. ఇవన్నీ ఇలా ఉంటే..ఇప్పుడు బీజేపీ నేతలలో కొత్త తలనొప్పి మొదలయింది. అదే రైతు రుణ మాఫీ. గతంలో రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి, హరీష్ రావు ల మధ్య తీవ్ర వాగ్వాదం నెలకున్న విషయం విదితమే. అయితే రైతులకు ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీని సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తే తాను రాజకీయాల నుంచి శాశ్వతంగా తొలగిపోతానని హరీష్ రావు ఆవేశపూరితంగా, పబ్లిక్‌గా ఛాలెంజ్ చేశారు. అయితే ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్న రేవంత్ రెడ్డి ఎలాగైనా సరే రుణమాఫీని ఆగస్టు 15 లోగా చేసి తీరాలని కసిగా ఉన్నారు.గత నెల రోజులుగా రుణమాఫీపై కసరత్తు చేసిన రేవంత్ సర్కార్ ఇప్పుడు ఆ దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అందులో భాగంగానే రైతు రుణమాఫీపై మార్గదర్శకాలు విడుదల చేసింది. 2023 డిసెంబర్ నాటికి బకాయిలు ఉన్న రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని చూస్తున్నారు. తెల్ల రేషన్ కార్డు ప్రాతిపదికన ఈ రుణాల మాఫీ ప్రక్రియ జరుగుతుందని ప్రకటించారు అధికారులు. పరిస్థితులు చూస్తుంటే రేవంత్ రెడ్డి తాను అనుకున్న లక్ష్యం నెరవేర్చేలా ఉన్నారు. ఆగస్టు 15 లోగా రైతు రుణ మాఫీని విజయవంతంగా పూర్తిచేసేలా ఉన్నారు.ఇప్పుడు ఇదే అంశం బీఆర్ఎస్ నేతలను భయాందోళనలకు గురిచేస్తోంది. రుణమాఫీ విషయంలోరేవంత్ సర్కార్ ను ఇరకాటంలో పెట్టాలని భావించిన బీఆర్ఎస్ నేతలకు ఎక్కడ తమ పరువు పోతుందో అని భయపడిపోతున్నారు. బీఆర్ఎస్ హయాంలో రైతు రుణ మాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోయారు. దీంతో అప్పట్లో రైతుల ఆగ్రహానికి గురవ్వాల్సి వచ్చింది. ఇప్పుడు రేవంత్ సర్కార్ రుణ మాఫీని అమలు చేసినట్లయితే రైతుల నుంచి తమ పార్టీకి మరింత వ్యతిరేకత వస్తుంది. ఇప్పుడు ప్రభుత్వాన్ని ఏ రకంగా ఇరకాటంలో పెట్టాలా అని బీఆర్ఎస్ నేతలు తలలు పట్టుకుంటున్నారు. ఇక హరీష్ రావు పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుక మాదిరిగా తయారయింది. తాను అనవసరంగా రేవంత్ తో ఛాలెంజ్ చేసి రెచ్చగొట్టడం తొందరపాటే అని భావిస్తున్నట్లు సమాచారం.హరీష్ రావు తాను చెప్పినట్లు రాజకీయాలనుంచి శాశ్వతంగా తప్పుకుంటారా? ఒకవేళ అదే జరిగితే కేసీఆర్ కుడిభుజం విరిగిపోయినట్లే. హరీష్ రావు తప్పించుకునే యత్నం చేస్తే కాంగ్రెస్ శ్రేణులు వదలరు. హరీష్ రావు ఇక ప్రజాక్షేత్రంలోతల ఎలా ఎత్తుకుంటారని అంటున్నారు. రుణమాఫీని విజయవంతం చేయడం ద్వారా రేవంత్ రెడ్డి మరో మెట్టు ఎదిగినట్లేనని కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నాయి. ఎలాగైనా రేవంత్ సర్కార్ ను ఇరికించాలని చూసిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు తామే ఇరుక్కున్నామని బాధపడుతున్నట్లు తెలుస్తోంది. వెనకా ముందూ చూసుకోకుండా ఎదుటివారిని రెచ్చగొడితే ఫలితం ఇలానే ఉంటుందని బీఆర్ఎస్ కార్యకర్తలు బాహాటంగానే హరీష్ రావు చర్యను ఖండిస్తున్నారు. అయితే కొంతకాలంగా హరీష్ రావు బీజేపీలోకి మారతారని ప్రచారం జరుగుతూ వస్తోంది.

# ప్రేమ పేరుతో మోసం... ఆందోళన చేసిన ప్రియురాలు

కరీంనగర్, ప్రేమ పేరుతో మోసం చేశాడని ఆరోపిస్తూ ప్రియుడి ఇంటి ముందు ఓ యువతి ఆందోళనకు దిగింది. తనను గర్భవతిని చేసి మరో అమ్మాయితో పెళ్లికి సిద్ధమయ్యాడని ఆరోపించింది. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాలలో ఈ ఘటన చోటు చేసుకుంది. తనను గర్భవతిని చేసి మరో అమ్మాయితో పెళ్లికి సిద్ధమయ్యాడని ఆందోళన చేస్తూ ఓ యువతి తన ప్రియుడి ఇంటి ముందు బైఠాయించింది. దీంతో ఆ యువకుడి బంధువులు ఆ యువతిని చితకబాదారు. ఆమె ఫోన్‌ను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. సుల్తానాబాద్‌కు చెందిన ఆ యువతి.. ఐదేళ్లుగా తమ మధ్య ప్రేమ నడిచిందని చెబుతోంది. సమాచారం మేరకు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. యువతిని స్టేషన్‌కు తీసుకెళ్లి పోలీసులు విచారణ చేపట్టారు.సుద్దాల గ్రామానికి చెందిన ఓ యువకుడు, మరో గ్రామానికి చెందిన యువతి గత ఐదేళ్లుగా గాఢంగా ప్రేమించుకున్నారు. కుటుంబ సభ్యులకు తెలియకుండా వీరు రహస్యంగా ప్రేమ పెళ్లి చేసుకున్నారు. ఫలితంగా తల్లిదండ్రులు కూడా కాబోతున్నారు.. కానీ సీన్ కట్ చేస్తే కట్టుకున్న భార్యను వదిలేసి మరొక వివాహానికి సిద్ధమయ్యాడు. ప్రియుడు మరో పెళ్లికి రెడీకావడంతో అతడి ఇంటి ముందు యువతి ధర్నాకు దిగింది. దీంతో ధర్నా చేస్తున్న యువతిపై యువకుడి కుటుంబ సభ్యులు, బంధువులు దాడికి ఒడిగట్టారు. దీంతో యువతి కుటుంబ సభ్యులు, మహిళా సంఘాలు అడ్డుకున్నారు. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా యువతి మీడియాతో మాట్లాడుతూ.. తనే ప్రేమిస్తున్నానని నా వెంటపడ్డాడు. వచ్చిన ప్రతి పెళ్లి సంబంధాన్ని చెడగొట్టాడు. కాళ్లు పట్టుకుని ప్రేమించమని బతిమిలాడాడు. దీంతో ప్రేమించాను. పెళ్లి చేసుకుందామని ఒత్తిడి తెచ్చాడు. మా ఇంట్లో విషయం చెప్పి పెళ్లి చేసుకున్నాం. వాళ్ల ఇంట్లో చెప్పమంటే అతడి నాన్నకు మెసేజ్ చేశాడు. మా విషయం మొత్తం వాళ్ల అత్తమ్మకు తెలుసు. పెళ్లికి కావాల్సిన షాపింగ్ ఆమెతోనే చేశాము. ఒక రోజు ఉన్నట్లుండి వాళ్ల నాన్న ఫోన్ చేశాడని వెళ్లాడు. మూడు రోజులు ఫోన్ లో టచ్ లో ఉన్నాడు. అకస్మాత్తుగా ఫోన్ స్విచ్ ఆఫ్ పెట్టుకున్నాడు. దీంతో దిక్కుతోచని స్థితిలో ఇలా ఆందోళనకు దిగాల్సి వచ్చింది.' అంటూ చెప్పుకొచ్చింది.

ఇప్పుడు తన పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని కంటతడి పెట్టుకుంది. బాధితురాలు చేపట్టిన న్యాయ పోరాటానికి మహిళ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని యువతిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఇద్దరు ప్రేమ పెళ్లి కనుక చేసుకుని ఉంటే ఇరు కుటుంబాలను పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తామని చెప్పుకొచ్చారు.

**దుబ్బాకలో సేమ్ టు సేమ్**

తనను ప్రేమించి వాడుకుని వదిలేశాడంటూ ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు ధర్నాకు దిగింది. గత నెలలో సిద్దిపేట జిల్లా అక్బర్పేట భూంపల్లి మండలం రామేశ్వరంపల్లి గ్రామానికి చెందిన పల్లె కవిత, పల్లె శ్రీకాంత్ గత ఎనిమిదేళ్లుగా ఇరు కుటుంబాలకు తెలియకుండా ప్రేమించుకుంటున్నారు. ప్రియురాలు ఇటీవల ప్రియుడితో పెళ్లి ప్రస్తావన తీసుకరావడంతో ముఖం చాటేయడమే కాకుండా, అమ్మాయి ఎవరో తనకు తెలియదని, తనతో ఎటువంటి సంబంధం లేదని ప్రియుడు చెప్పడంతో ప్రియురాలు కుటుంబ సభ్యులతో ప్రియుడి ఇంటి ముందు ఆందోళనకు దిగింది. దీంతో అక్కడ ఇరు కుటుంబాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టి శ్రీకాంత్ ను దుబ్బాక పోలీస్ స్టేషన్ కు తరలించారు

# ఆకుపచ్చని కోరుట్లగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య -అనిల్**
**కోరుట్లలో వనమహోత్సవం**

కోరుట్ల, ఆకుపచ్చని కోరుట్ల పట్టణంగా తీర్చిదిద్దాడమే లక్ష్యంగా అందరు పనిచేయాలని కోరుట్ల మున్సిపల్ చైర్ ర్సన్ అన్నం లావణ్య -అనిల్ అన్నారు.మంగళవారం కోరుట్ల మున్సిపల్ పరిధిలోని ఏకీన్ పూర్, సాయిబాబా మందిరం సమీపంలలో 75 వ హరిత వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా చైర్ ర్సన్,మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి,ఇతర అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా టెకోమ, వేప,కానుగ, గుల్మోర్ వంటి మొక్కలు నాటి వాటి రక్షణ కోసం ట్రీ గార్డ్స్ అమర్చారు.ఆనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య, మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ రానున్న భవిష్య తరాలకు, కాలుష్య నివారణ లేకుండా నాటిన మొక్కలను, సంరక్షించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ప్రతి ఒక్కరూ ఈ వనమహోత్సవం కార్యక్రమంను ఒక బాధ్యతగా స్వీకరించి మొక్కలు నాటాలని ,నాటడమే కాకుండా వాటి సంరక్షణకు పాటుపడాలని అలా వాటిని సంరక్షించినప్పుడే వనమహోత్సవం విజయవంతం అవుతుందని అంతే కాకుండా పర్యావరణానికి మేలు జరుగుతుందని వారు తెలిపారు..

ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ గడ్డమీద పవన్, వార్డు కౌన్సిలర్ బద్ది సుజాత, వార్డు సభ్యులు, మున్సిపల్ అధికారులు గజానంద్, ప్రవీణ్, శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

# పాక్ ఆక్రమిత కశ్మీర్(పిఓకె) పై కన్నేసిన చైనా?

న్యూఢిల్లీ: తూర్పు లద్దాఖ్ లో చైనా, భారత సైన్యం చేతిలో విఫలమయ్యాక, ఇప్పుడు పాక్ ఆక్రమిత కశ్మీర్(పిఓకె) పై కన్నేసింది. ఉపగ్రహ చిత్రం ద్వారా చైనా కజాకిస్థాన్ లో 13000 అడుగుల ఎత్తులో ఓ సైనిక స్థావరాన్ని ఏర్పరచుకుంటోందని స్పష్టమైంది. అది పాక్ ఆక్రమిత కశ్మీర్ కు అత్యంత సమీపంలో ఉంది. అయితే ఈ వార్తలను చైనా ఖండిస్తోంది.చైనాకు తన భూభాగాన్ని విస్తరించుకోవాలన్న కాంక్ష ఎక్కువ. 'ద టెలిగ్రాఫ్' రిపోర్టు ప్రకారం చైనా కజాకిస్థాన్ లో ఈ రహస్య సైనిక స్థావరాన్ని దశాబ్ద కాలంగా నిర్మిస్తోందని వార్త. కజాకిస్థాన్ ఇదివరకటి సోవియట్ నుంచి విడిపోయి స్వతంత్ర దేశంగా ఉంది.మీడియా రిపోర్టుల అనుసారం చైనా నిఘా టవర్ ను కూడా ఏర్పాటు చేసింది. అది ఆఫ్ఘనిస్థాన్ కు అత్యంత సమీపంలో ఉంది. దీనిని 'కౌంటర్ టెర్రర్ బేస్' రూపంలో 2021 లో నిర్మించారని 'ఎకనామిక్ టైమ్స్' పేర్కొంది.

ప్రస్తుతం చైనా మధ్య ఆసియా ప్రాంతంలో పట్టును సాధిస్తోంది. కజాకిస్థాన్ లో చైనా సైనిక స్థావరం కేవలం సైనిక పరంగానే కాక, ప్రాంతీయ ప్రభావాన్ని చూపేదిగా ఉండనున్నది. చైనా తన ఇరుగుపొరుగు దేశాల భూభాగాలను ఆక్రమించుకుని విస్తరించాలని చూస్తోందన్నది యధార్థం.

# తిను పదార్థాలను శుభ్రంగా ఉంచాలి

**-హోటల్స్, స్వీట్ హౌస్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ యజమానులకు సూచించిన మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి**

మంథని : మంథని మున్సిపాలిటీ పరిధిలోనీ హోటల్స్, స్వీట్ హౌస్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్, తోపుడు బండ్ల యజమానులు వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని తిను పదార్థాలను శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి సూచించారు. మంథని పురపాలక సంఘం కార్యాలయంలో తినుబండారాల వ్యాపారస్తులతో మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమ సురేష్ రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారులతో మున్సిపల్ చైర్ పర్సన్ రమా సురేష్ రెడ్డి మాట్లాడుతూ తిను పదార్థాల వల్ల ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో తీసుకునే జాగ్రత్తలు తూచా తప్పకుండా పాటించాలని లేనియెడల తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, పాలక వర్గ సభ్యులు శ్గుండా విజయ లక్ష్మి పాపారావు, వి కే రవి లతో పాటు వ్యాపారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీధర్ బాబుకు ఓటేస్తే అన్నదమ్ములిద్దరు ప్రజాసేవ చేస్తుండ్లు

**వారి సేవలను ఓర్వలేకనే విమర్శలు చేస్తున్న పుట్ట మధు**

**-ప్రభుత్వ కార్యాలయాలు సైతం అత్యంత హంగులతో నిర్మించాలనేది మంత్రి శ్రీధర్ బాబు ఆలోచన**

**-అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే ఊరుకునేది లేదు**

**-పాత్రికేయుల సమావేశంలో కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక**

మంథని : శ్రీధర్ బాబు కు ఒక్క ఓటు వేస్తే ఆ ఒక్క ఓటుతో ఇద్దరు అన్నదమ్ములు ప్రజలకు పగలు రాత్రి అనే తేడా లేకుండా ప్రజల కోసం,వారి కార్యకర్తల కోసం అనుక్షణం పని చేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వొడ్నాల శ్రీనివాస్, ఎరుకల ప్రవీణ్, నూకల బానయ్య, మంథని సత్యం, ఆర్ల నాగరాజు లు పేర్కొన్నారు. బుధవారం మంథని ప్రెస్ క్లబ్ లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు మారుపేరైన పుట్టమధు మా నాయకులను విమర్శించడం దొంగే దొంగన్నట్లు ఉందన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఆయన సోదరుడు శ్రీనుబాబు లకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే వారిపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నాడని విమర్శించారు. మంత్రి శ్రీధర్ బాబు మీలాంటి దొంగలను దృష్టిలో పెట్టుకొనే ఎవరు బెదిరించిన డబ్బులు ఇచ్చి పనుల్లో నాణ్యత లేకుండా చేయొద్దు అని తెలపడం జరిగిందని అట్టి విషయన్ని వక్రీకరించి మాట్లాడటం సిగ్గు చేటు అని అన్నారు.నువ్వు నీ కుటుంబ సభ్యులు, కమీషన్ల కక్కుర్తి పడే మిషన్ కాకతీయ, భగీరథ, రోడ్లు, బ్రిడ్జి ల పనుల్లో కాంట్రాక్టర్లు ను బెదిరించి కోట్ల రూపాయల సంపాదించింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.నువ్వు రాజాగృహ కట్టుకుంటే సరిపోదు ప్రభుత్వ, మున్సిపల్ భవనాలు కూడా అత్యంత హంగులతో నిర్మించాలి అనేది మంత్రి శ్రీధర్ బాబు ఆలోచన అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి హక్కుల ద్వారా ఏ వ్యక్తి ఎక్కడైనా పోటీ చేసే హక్కు ఉందన్నారు. నువ్వు పదవి కోసం కమాన్ పూర్ పోయవనే విషయం మరిచి నువ్వు స్థానికత గురించి చెప్పడం ఏందన్నారు.కెసిఆర్ గజ్వేల్ లో పుట్టడా? కేటీఆర్ సిరిసిల్ల లో పుట్టడా ?ఎవరైనా ఎక్కడ నుంచి అయినా పోటీలో ఉండొచ్చు అన్నారు.నువ్వు 2014లో ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత కాంట్రాక్టర్లు అందరినీ పిలిచి బెదిరింపులకు పాల్పడి కమిషన్లు తీసుకున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. దొంగే దొంగ అన్నట్లుగా ని వ్యవహారశాలి ఉన్నది నీకు దమ్ముంటే ఆధారాలతో ప్రజల ముందు నిరూపించాలని సవాల్ విసిరారు. నువ్వు కమీషన్లు తీసుకున్నావు కాబట్టే ఇవాళ నీకు ఇలాంటి ఆలోచనలు కలుగుతున్నాయన్నారు.మంథని మున్సిపల్ ఆఫీస్ ని మున్సిపల్ పరిధిలో వైభవంగా అన్ని అధునాతన సౌకర్యాలతో నిర్మించడం కోసం శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కు అనువైన స్థలం కోసం ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు.మున్సిపల్ ప్రజల ఆహ్లాదం కోసం స్విమ్మింగ్ పూల్ నిర్మాణం చేపట్టాలని అన్నారు, మంథనిలో ఉండే ప్రతి ఒక్కరూ అభివృద్ధి పాలాలను వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని శ్రీధర్‌బాబు అన్నారని నాయకులు తెలిపారు .రాజ్యాంగబద్ధంగా నియమించబడ్డ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమా ర్క ను, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ను ఎమ్మెల్యేలు అని ఏకవచనం తో సంబోధించడం నీ అహంకారానికి, ఆవివేకానికి నిదర్శనం అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి మున్సిపల్ ఆఫీస్ కూడా నిర్మించలేని నువ్వు, అభివృద్ధి జరుగుతుం టే అడ్డుకోవాలని చూస్తే ఉరుకునేది లేదని నాయకు లు హెచ్చరించారు.ఈ పాత్రికేయుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలు శివ, బూడిద శంకర్, జనగామ నర్సింగరావు, పేరవేన లింగయ్య, గోటికర్ కిషన్ జి, ఐలి శ్రీనివాస్, పర్వవెన మోహన్ యాదవ్, పార్వతి కిరణ్, కందుకూరి రామ్మూర్తి, రేపాక శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మీరు చేసిన దోపిడి పనులే అందరూ చేస్తారనుకోవడం అవివేకం

**-మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి**

మంథని : గతంలో బిఆర్ఎస్ పాలనలో మీరు చేసిన దోపిడీల పనులే ప్రస్తుతం శ్రీధర్ బాబు హయాంలో కొనసాగిస్తున్నారని అనుకోవడం పూర్తిగా వారి అవివేకానికి నిదర్శనమని మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి అన్నారు.మంథని పట్టణంలోని మంత్రి శ్రీధర్ బాబు నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి మున్సిపల్ పాలకమండలి సభ్యులతో కలసి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. మంగళవారం టిఆర్ఎస్ పార్టీ నాయకుడు పుట్ట మధుకర్ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆయన సోదరులు శ్రీనుబాబు పై మరియు మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి పై చేసిన ఆరోపణ లను మున్సిపల్ చైర్మన్ తో పాటు పాలకవర్గ సభ్యులు తీవ్రంగా ఖండించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి మాట్లాడుతూ తమ కాంగ్రెస్ ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి పనులకు తాము తమ నాయకులు ఎవరు అడ్డుపడరని చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి పుట్ట మధు మాట్లాడుతున్నారని విమర్శించారు. మంథని నుండి గెలిచిన వ్యక్తి శ్రీధర్ బాబు ఒక్కరే అయినప్పటికీ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో మంథని ప్రాంత ప్రజలకు ఎట్లాంటి అసౌకర్యాలను కలిగిన తన సోదరుడు శీను బాబు ద్వారా నిత్యం అందుబాటులో ఇద్దరు నాయకులు సేవ చేస్తున్నారని అటువంటి ప్రజా సేవ చేసే నాయకులపై విమర్శలు చేస్తే రాజకీయ పుట్టుగతూలు ఉండవనీ హెచ్చరించారు. తాము స్థానికులం కాదంటూ చేసిన ఆరోపణలు సైతం తీవ్రంగా ఖండిస్తున్నామని తాము పుట్టి పెరిగిన ప్రాంతం చదువుకున్న ప్రాంతం సైతం మంథని అని మా యొక్క స్థానికత విషయంలో ఏవైనా అనుమానాలు ఉంటే పుట్ట మధు వారి సతీమణి పుట్ట శైలజని అడిగి తెలుసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనులు అక్రమాలకు పాల్పడే చరిత్ర తమ నాయకులది తమ పార్టీ శ్రేణులది కాదని ఆ అలవాటు గతంలో ఉంది గనుక పచ్చకామర్ల వాళ్లకి లోకమంతా పచ్చగా కనబరిచినట్లు అగుపిస్తుందని ఇకనైనా ఇటువంటి చౌకబారు ఆరోపణలు మానుకొని తమ పనులు తాము చూసుకుంటే మంచిదని హితవు పలికారు.పుట్ట మధు ప్రజల్లో కనుమవుతున్న విషయాన్ని తెలుసుకొని నిత్యం వార్తల్లో కనబడాలని ఉద్దేశంతో నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారని అన్నారు. ఆరోపణలు చేయడం కాదు ఆధారాలతో బయటపెట్టాలని లేనిపక్షంలో ప్రజల నుంచి చీత్కారాలను ఎదుర్కోవాల్సి వస్తుందని సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్లు చొప్పకట్ల హనుమంతు, వి కే రవి, గుండా విజయలక్ష్మి పాపారావు, నక్క నాగేంద్ర శంకర్, కొట్టే పద్మా రమేష్, వేముల లక్ష్మి సమ్మయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు లేకున్నా ఆరోగ్య సేవలు

హైదరాబాద్, తెలంగాణలో అవసరం ఉన్న అందరికీ ఆరోగ్య శ్రీ సేవలు అందేలా చూడాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కేవలం రేషన్ కార్డు ఉన్న వాళ్లకే ఆరోగ్యశ్రీ సేవలు అందించొద్దని అందరికీ సేవలు అందుబాటులో ఉంటారన్నారు. ఆరోగ్య శాఖపై సమీక్షలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తెలంగాణలో రేషన్ కార్డు లేకపోయినా సరే ఆరోగ్యశ్రీ సేవలు అందాలని ఆ దిశగా విధి విధానాలు రూపొందించాలని సూచించారు రేవంత్ రెడ్డి. రేషన్ కార్డుకు, ఆరోగ్యశ్రీ కార్డుకు లింకు పెట్టొద్దన్నారు. తెలంగాణలో అందరికీ ఆరోగ్యశ్రీ కార్డులను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని... ఆర్ఎంపీ, పీఎంపీలకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వాలని కూడా సూచించారు. దీనిపై అధ్యయనం చేసి కొత్త జీవో విడుదల చేయాలన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించేలా చర్యలు చేపట్టాలన్నారు సీఎం. రూరల్ ఏరియాలో పనిచేసే వైద్యులకు పారితోషకం ఎక్కువ అందించి ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని కూడా చెప్పుకొచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రతీ బెడ్‌కు ఒక సీరియల్ నెంబర్ ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో సరైన వైద్య సదుపాయం అందేలా కలెక్టర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి ఆదేశించారు. హాస్పిటల్స్ మెయింటెనెన్స్ కోసం ప్రత్యేక వ్యవస్థ ఉండేలా చూడాలన్నారు.

**అన్నింటికీ ఇదే సూత్రం వర్తింపజేయాలి: హరీష్**

ఆరోగ్య శ్రీకి రేషన్ కార్డుతో పని లేకుండా చేసిన సీఎం మిగతా వాటికి కూడా ఇదే సూత్రం వర్తింప జేయాలని మాజీ మంత్రి హరీష్‌రావు డిమాండ్ చేశారు. ముఖ్యంగా రైతు రుణమాఫీకి కూడా రేషన్ కార్డు ఇతర పత్రాలు లేకుండానే ఇవ్వాలని సూచించారు. రేషన్ కార్డు నిబంధన ఎత్తివేయాలని అన్నారు.

# రైతు మాఫీ నిబంధనలు..ఉరి తాడు

హైదరాబాద్: తెలంగాణలో రైతుల రుణమాఫీ అంశంపై రాజకీయాలు జరుగుతున్నాయి. రైతులకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుంటే, రుణమాఫీ మార్గదర్శకాలు లబ్దిదారులను తగ్గిస్తాయని, సగం మంది రైతులకు అన్యాయం జరుగుతుందని ప్రతిపక్ష బీఆర్ఎస్ తో పాటు బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. రైతు రుణమాఫీ నిబంధనలు రైతులపాలిట ఉరితాడుగా మారతాయంటూ బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఎలాగైనా ఓడించాలని కాంగ్రెస్ నేతలు అడ్డగోలు హామీలు ఇచ్చారన్నారు. 'ఎన్నికల సమయంలో బహిరంగ సభల్లో కిసాన్, యువ, దళిత పాలసీలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. రూ.2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీకి 6 పేజీల నిబంధనలు (రుణమాఫీ మార్గదర్శకాలు) రూపొందించింది. రుణమాఫీ జరగాలంటే తెల్లరేషన్ కార్డు తప్పనిసరి చేస్తూ నిబంధన పెట్టారు. తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మరోసారి మోసగించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక పదేళ్ల నుంచి తెల్లరేషన్ కార్డులు మంజూరు చేయలేదు. మరోవైపు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక, రేషన్‌కార్డు దరఖాస్తులు తీసుకొని 7 నెలలయినా ఒక్కరికీ కూడా మంజూరు చేయలేదు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అడ్డదారులు తొక్కి తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. అదే సమయంలో విశ్వసనీయత లేని నేత అంటూ కేసీఆర్‌ను సీఎం పీఠానికి దూరం చేశారు. కానీ తనకు ఐదేళ్ల అధికారం ఉందని, ఏమైనా చేయవచ్చు అన్నట్లు రేవంత్ రెడ్డి పరిపాలన చేస్తున్నారు. రైతుల పక్షాన నిలిచింది బీజేపీ. అందుకే మద్దతు ధరలను ఎన్డీఏ ప్రభుత్వం రెట్టింపు చేసింది. మేం నిబంధనలు ప్రకారం దేశవ్యాప్తంగా కిసాన్ సమ్మాన్ నిధి ఇస్తున్నాం. కానీ కాంగ్రెస్ రేషన్ కార్డ్ తప్పనిసరి లాంటి నిబంధనలు, ఇంటికి రూ.2 లక్షల రుణమాఫీ అంటూ సగం మంది రైతులకు రుణమాఫీ ఎగ్గొట్టే ప్రయత్నం జరుగుతుందని' ఈటల రాజేందర్ ఆరోపించారు.రైతులకు కిసాన్ సమ్మాన్ నిధితో ప్రయోజనం చేకూర్చాం. కానీ తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫీకి ఆరు పేజీల నియమ నిబంధనల అవసరం ఏముంది. ఏ కండీషన్ లేకుండా అర్హులైన అందరికీ రుణాలు మాఫీ చేయాలి. నిజాలు చెబితే ప్రజలు నమ్మరని, వాళ్లు నిజాలు నమ్మాలనుకోవడం లేదని రేవంత్ రెడ్డి చెప్పిన మాటల క్లిప్ ప్రదర్శించారు. రాజకీయ పార్టీలు, నేతలు ప్రజల్ని మోసం చేయాలని చూస్తారట. కానీ కేసీఆర్ లాంటి నేతను గద్దె దింపడానికి ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించారు. అంతే కానీ హస్తం పార్టీపై ప్రేమతో కాదు. నాకు తెలిసి తెలంగాణ ప్రజలు ఆకలిని భరిస్తారు. కానీ అవమానాన్ని మాత్రం భరించలేరు. ధర్మం తాత్కాలికంగా ఓడిపోవచ్చు. నీతి, నిజాయితీనే వాళ్లు కోరుకుంటారు. మోసపూరిత హామీలు నమ్మి కాంగ్రెస కు ఓట్లు వేశారు.

# 'ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు కావాలంటే నైపుణ్యమే ప్రధానం'..

బెంగళూరు: కర్నాటకలో కొత్త రచ్చ రాజుకుంది. రిజర్వేషన్ల వ్యవహారం అగ్గి రాజేసింది. ప్రైవేట్ సంస్థల్లో కిందిస్థాయి ఉద్యోగాలను వందశాతం కన్నడిగులతోనే భర్తీ చేసేలా కర్నాటక ఒక బిల్లును రూపొందించింది. దీనికి నిన్న కేబినెట్ ఆమోదం తెలిపింది. రేపు ఈ బిల్లుని అసెంబ్లీలో ప్రవేశపెడతారు. అయితే ఈ బిల్లుపై పరిశ్రమవర్గాలు మండిపడుతున్నాయి. ఈ బిల్లు ప్రకారం ప్రైవేట్ సంస్థల్లోని గ్రూప్-సి, గ్రూప్-డి? పోస్టులను కచ్చితంగా కన్నడిగులతోనే భర్తీ చేయాల్సి ఉంటుంది. ఏదైనా పరిశ్రమ లేదా కంపెనీలో మేనేజ్‌మెంట్ కేటగిరిలో 50శాతం మందిని, నాన్‌మేనేజ్‌మెంట్ కేటగిరీలో 70శాతం మందిని.. కేవలం స్థానికులనే నియమించుకోవాల్సి ఉంటుంది. కర్నాటకలోని ఏ ప్రైవేట్ సంస్థకైనా ఈ రూల్‌ను తప్పనిసరి చేయబోతోంది ప్రభుత్వం. కర్నాటకలో ఉద్యోగాల కోసం రిజర్వేషన్లు ఇవ్వాల్సిన పని లేదని ఐటి రంగ నిపుణుడు మోహన్‌దాస్ పాయ్ చెబుతున్నారు. అసలు తమ రాష్ట్రంలో ఉద్యోగాల కొరత లేదనీ, అటువంటప్పుడు వందశాతం రిజర్వేషన్లు ఎందుకని ఆయన నిలదీస్తున్నారు. అసలు కర్నాటకలో ఏం జరుగుతోందని ఆయన నిలదీస్తున్నారు. కర్నాటక ప్రభుత్వ తీరును బయోకాన్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా కూడా తప్పుబట్టారు. ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు కావాలంటే నైపుణ్యమే ప్రధానమన్నారు. టెక్నాలజీలో మనం అగ్రగామిగా ఉన్నామనీ, ఇలాంటి చర్యల ద్వారా మన స్థాయిని తగ్గించుకోకూడదని కిరణ్ మజుందార్ షా ట్వీట్ చేశారు. అయితే, పరిశ్రమ వర్గాల నుంచి వస్తున్న వ్యతిరేకతను కర్నాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే కొట్టిపారేశారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**